


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

బుధవారం, 18 ఫిబ్రవరి 2026

పేజీలు 18

అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ప్రస్థానం

## ప్రజలకు సేవ చేయడమే జీవిత లక్ష్యం





అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవ చేయడంలో ఉన్న ప్రత్యేకతను గుర్తించి ఆనాడే తాను ప్రజలకు సేవ చేయాలని గొప్ప లక్ష్యాన్ని ఎంచుకున్నారు. దానిని సాధించాలనే తపనతో ఐఏఎస్ ను సాధించి వివిధ క్యాడర్లలో తన సేవలను అందించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను తొలుత జిల్లా కలెక్టర్‌గా నెల్లూరు జిల్లాకు కేటాయించారు. అనంతరం బదిలీలలో భాగంగా అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు.

ఎన్ఎస్ఎస్ స్ఫూర్తితో కలెక్టర్‌గా విధులు

**ఐఏఎస్‌గా వివిధ శాఖలలో ప్రత్యేక పనితీరు**

అనంతపురం బ్యూరో/ కలెక్టరేట్ మేజర్ న్యూస్



**నెల్లూరు నుంచి అనంతకు... ఐఏఎస్ ఓ ఆనంద్ సేవా ప్రస్థానం**

**నీరు,ఉపాధి,విద్యే, అభివృద్ధి దిశగా కలెక్టర్ ఫోకస్!!**

**కేరళలో ఉన్న త్రివేండ్రం ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి**

అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ప్రత్యేక ఇంటర్వ్యూ!!

జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. జిల్లాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు జిల్లాలోని సమస్యలను పరిష్కరించేందుకు తనకంటూ ప్రత్యేక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. కేవలం పరిపాలనా పరంగానే కాకుండా జిల్లాకు అవసరమైన నీటి వనరుల పెంపు తో పాటు జిల్లాలోని యువతకు ప్రధానంగా ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఏర్పాటు చేసుకోవాల్సిన వివిధ పరిశ్రమలు వారు తమ కెరీర్ ను తీర్చిదిద్దుకునేందుకు వారికోసం ఏర్పాటు చేయాల్సిన వివిధ ప్రధాన అంశాలను ఆధారంగా చేసుకుని తన అడుగులను ముందుకు వేస్తున్నారు. తాను కలెక్టర్గా పని చేసిన

04 పేజీలో



### జిల్లాలో వ్యవసాయం ఏ విధంగా ఉంది..?

జిల్లాలో ప్రధానంగా మైక్రో ఇరిగేషన్ మీద ఆధారపడి వ్యవసాయం కొనసాగుతోంది. ఈ ఏడాది తాము 15 వేల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ ద్వారా వ్యవసాయాన్ని హార్టికల్చర్ ద్వారా అభివృద్ధి చేశాం. రానున్న రెండు మూడు సంవత్సరాలలో దీనిని 30 వేల హెక్టార్లకు పెంచేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగా హార్టికల్చర్ అభివృద్ధి కోసం హార్టికల్చర్ అధికారులతో రైతులతో సమన్వయం చేస్తూ ఎప్పటికప్పుడు దాని అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు గురించి వారికి వివరించి ఆ దిశగా అడుగులు వేయాలని సూచనలు చేస్తున్నాం. ఈ అంశం కూడా పెద్ద ఎత్తున ఫలితం చూపుతోంది. ప్రధానంగా రైతులు కూడా దీనికి ఆకర్షితులై హార్టికల్చర్ పంటలను పండించేందుకు ఆసక్తి చూపుతున్నారు. మార్కెటింగ్ సౌకర్యాన్ని కూడా కల్పించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నాం.

---

పండుగలు ఆనందానికి, ఉత్సాహానికి మాత్రమే కాకుండా మనుషుల మధ్య ఐక్యతను పెంపొందించే పవిత్ర సందర్భాలు. ఆ గ్రామంలో జరిగే పండుగలు నిజంగా ఐక్యతకు మారుపేరు అని చెప్పవచ్చు.పండుగ సమయం రాగానే గ్రామం మొత్తం ఒక కుటుంబంలా మారుతుంది. పెద్దలు, చిన్నవారు, యువత, మహిళలు అన్న తేడా లేకుండా అందరూ కలసి ఏర్పాట్లలో పాల్గొంటారు. ఈ గ్రామం లో దాదాపు 22వేల జనాభా ఉంది. గ్రామం పెద్దల యొక్క కట్టుబాట్లకు ప్రసిద్ధి... ఈ గ్రామం ఏక్కడో కాదండోయ్ బుక్కరాయ లు పాలించిన గ్రామం.. బుక్క"రాయసముద్రం "... ఆనాడు బుక్క" రాయలంత"ఎంత ఆదర్శంగా నిలిచారో... అదే విదంగా ఆ గ్రామకట్టుబాట్లు ప్రజలు అదే విధంగా కట్టుబడి ఉంటారు.. దైవ కార్యక్రమం అంటే భక్తి శ్రద్దలతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు.

ఆ గ్రామం దైవకార్యాలకు "సముద్రం" అంత"ఆదర్శం

- రూ.2కోట్లతో హర హర అయ్యప్ప దేవాలయం
- ఆ గ్రామ పండుగలు ఐక్యతకు మారుపేరు



## ఐక్యతా భావమే ఆ గ్రామానికి అసలైన శోభ

మే13న పెద్దమ్మ తల్లి దేవర

బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్

దైవ కార్యక్రమం మొదలు పెడితే గ్రామ వీధులను శుభ్రపరచడం, దేవాలయాన్ని అలంకరిం చడం, కార్యక్రమాల నిర్వహణ ప్రతి పనిలోనూ పరస్పర సహకారం స్పష్టంగా కనిపిస్తుంది. బ్రహ్మోత్సవాలు, దేవాలయ వార్షికోత్సవా లు, ఇతర పండుగలన్నీ ఘనంగా నిర్వహిస్తారు. భజనలు, హరికథలు, అన్నదాన కార్యక్రమాలు వంటి కార్యక్రమాల్లో గ్రామస్తుల ఐక్యత



మరింత వెలుగులోకి వస్తుంది. ఎవరికైనా సహాయం అవసరమైతే అందరూ ముందుకు వచ్చి చేయూతనిస్తారు.

పండుగల సమయంలో కలిసికట్టుగా పని చేయడం వల్ల పరస్పర ప్రేమ, గౌరవం పెరుగుతాయి. చిన్న చిన్న విభేదాలు కూడా ఆ ఆనంద వాతావరణంలో కరిగిపోతాయి. అందుకే మా గ్రామ పండుగలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి. మొత్తానికి, ఆ గ్రామంలో పండుగ లు కేవలం ఆచారాలు మాత్రమే కాకుండా, మనసులను కలిపే పవిత్ర వేడుకలు. ఈ ఐక్యతా భావమే మా గ్రామానికి అసలైన శోభ.

మిగతా 3లో

---




## రోడ్డుకు ట్యాక్స్ వేసిన ఆర్ఐ, సచివాలయ అడ్మిన్

### సిడిఎంఏకు ఫిర్యాదు చేసిన మహిళ

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అనంతపురం కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది కొన్ని సందర్భాలలో పరిధికి మించి వ్యక్తిగత కక్ష సాధింపులకు పాల్పడడం పరిపాటిగా మారింది. ఇలాంటి వ్యవహారమే నగరంలోని కొవ్వూరు నగర్‌లో వెలుగు చూసింది. అయితే వారి ఆగడాలను తిప్పికొడుతూ.. సంబంధిత మహిళ మునిసిపల్ సిడిఎంఏకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రోడ్డును సైతం ఖాళీ ప్లాటుగా చూపుతూ.. టాక్స్ వెయ్యడాన్ని తప్పుపడు తూ.. ఫిర్యాదు చేయగా.. సదరు ఫిర్యాదు పై విచారణ చేయాలని సిడిఎంఏ కార్యాలయ అధికారులు రీజినల్ డైరెక్టర్ నాగరాజుకు, అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావుకు రెఫర్ చేశారు. అయితే ఎవరు ఆ ఆర్ఐ.. సచివాలయ అడ్మిన్ ఎవరన్నా చర్చ ఇప్పుడు నగరపాలక సంస్థ కార్యాలయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## ఎంజేరు సిద్దేశ్వర స్వామి అగ్నిగుండంకు పోటెత్తిన భక్తులు

08

# సెటిల్‌మెంట్ పట్టా ఇవ్వకుండా రెవిన్యూ అధికారులు తిప్పుకుంటున్నారు..

### న్యాయం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు బాధితురాలి వినతి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నా భర్త పేరు మీద ఉన్న స్థిరాస్థికి సంబంధించిన సెటిల్ మెంట్ పట్టా మంజూరు చేయాలని నెలల తరబడి కూడేరు మండల రెవిన్యూ కార్యాలయం చుట్టు తిరుగుతున్నా... అక్కడ అధికారులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారని,చివరకు విసిగి వేసారిపోయిన బాధితురాలు ప్రమీలమ్మ మంగళవారం తమ కుటుంబ సభ్యులతో కలసి జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ప్రమీలమ్మ మాట్లాడుతూ తన భర్త లేట్ లక్ష్మన్న పేరు మీద కూడేరు మండలం బ్రాహ్మణపల్లి రెవెన్యూ పొలం సోత్రియం భూమి సర్వేనెంబర్ 94-1 లో పది ఎకరాల పొలము డాక్యుమెంట్ నెంబర్ 3525/1965 ప్రకారం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ద్వారా సంక్రమించిందని,అయితే ఈ ఆస్తికి సంబంధించి సెటిల్మెంట్ పట్టా మంజూరు చేయాలని... గత కొన్ని నెలలుగా రెవిన్యూ అధికారులు రిపోర్టు ఇవ్వకుండా. కార్యాలయం చూట్టు కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా జాయింట్ కలెక్టర్, విజయవాడ సిసిఎల్ నుంచి సెటిల్‌మెంట్ మంజూరు చేయలని ఆదేశించినప్పటికి కూడేరు మండల రెవిన్యూ అధికారులు న్యాయం చేయడం లేదన్నారు. ప్రస్తుత నూతన జాయింట్ కలెక్టర్ సారైనా మాకు స్పందించి తక్షణమే కూడేరు రెవిన్యూ అధికారులను ఆదేశిలించి... మా స్థలానికి సంబంధించి సెటిల్‌మెంట్ పట్టా మంజూరు చేయించి న్యాయం చేయాలని ప్రమీలమ్మ కోరారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ... రెవిన్యూ అధికారులతో మాట్లాడి తగిన పరిష్కారం చూపుతామని తెలియజేశారు.

# పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు

### వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఏడాదిలో రెండుసార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకుంటే పిల్లల్లో నులి పురుగులు నశించి, వారు తినే ఆహారం బలాన్ని చేకూర్చి, వారిలో శారీరక, మానసిక ఎదుగుదలకు ఉపయుక్తంగా ఉంటుందని పెద్ద కౌకుంట్ల పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన తెలిపారు. మంగళవారం పెద్ద కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ లక్ష్మీ చందన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో 95 శాతం మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు తెలిపారు. ఇందులో ఎలాంటి దుష్ప్రభావాలు తలెత్తకుండా కార్యక్రమం విజయవంతమైనట్లు తెలిపారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు వెంకటరమణ మాట్లాడుతూ పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గుర్తు చేశారు. భోజనానికి ముందు, భోజనం తర్వాత, మరుగుదొడ్డి వినియోగం తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. రక్తహీనత నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య సహాయకులు ఎం ప్రసాద్ రావు, ఏఎన్ఎం కళావతి, ఆశ వర్కర్లు ఈశ్వరమ్మ, మహాదేవి, ఉపాధ్యాయులు, బడి పిల్లలు పాల్గొన్నారు.

# యాడికిలో లేగ దూడల ప్రదర్శన



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం పశు వైద్యశాల ఆవరణ యందు మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ అనంతపురం వారి సౌజన్యంతో మేలు జాతి లేగదుడుల ప్రదర్శన శిబిరం నిర్వహించారు. మేలు జాతి లేగ దూడలు యాడికి పెద్దపేట గ్రామాల నుండి 58 లేగదూడలు ఈ కార్యక్రమంలో వచ్చినట్లు వాటిని పరిశీలించి మూడు మేలు జాతి దూడలకు బహుమతులు ప్రధానం చేసినట్లు పశు వైద్యాధికారులు తెలిపారు. రైతులకు 100 శాతం సబ్సిడీతో లింగ నిర్ధారిత వీర్యం 9శీ శాతం కచ్చితంగా ఆడదుడలు పుట్టే వీర్యమును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, పశువైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మండలం నుంచి కనుమరుగవుతున్న ఆర్టీసీ సర్వీసులు

## ఇప్పటికే 10 సింగిల్స్ రద్దు

**15 రోజులుగా మరో నాలుగు సింగిల్స్ కు మంగళం.**

**లబో దిబోమంటున్న ప్రయాణికులు**

**పట్టించుకోని ఆర్టీసీ అధికారులు**



కుందుర్పి (మేజర్ న్యూస్) : ఆర్టీసీ సర్వీస్ అంటేనే ఆదాయంతో సంబంధం లేకుండా ప్రజాఅవసరాలను దృష్టిలో పెట్టుకుని నడపాల్సి ఉంటుంది. అయితే కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో మేనేజర్ నిర్లక్ష్యం కారణంగానో,లేక ప్రజలకు సౌకర్యాలు అందించడం ఆయనకు ఇష్టం లేకనో మండలానికి వస్తున్న 10 సింగిల్స్ కు పైగా రద్దయ్యాయి. ఇంత జరుగుతున్న గతంలో మంత్రి ఉషశ్రీచరణ్ కూడా సర్వీసుల పునరుద్వీకరణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలో జరిగే మండల సర్వసభ్య సమావేశాలకు సైతం ఆర్టీసీ అధికారులు డుమ్మా కొట్టడం,,లేదా కండక్టర్లు మాత్రమే వచ్చి వెళుతుంటారు. కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో నుండి ఉదయం 6గంటలకు బయలుదేరి కళ్యాణదుర్గం,శెట్టూరు,కుందుర్పి మండలాలగ్రామాల మీదుగాకర్ణాటకలోని పరశురాంపురం,చెలికేర వరకు వెళ్లే చెలికేర ఫోర్ సింగిల్ సర్వీస్ తో పాటు కుందుర్పిలో నైట్ హాల్ట్ ఉండి ఉదయం ఐదు గంటలకు, సాయంత్ర ఐదు గంటలకు చెలికేరకు వెళ్లాల్సిన ఫోర్ సింగల్ సర్వీస్,నింగనపల్లి వెళ్లే నింగనపల్లి ఫోర్ సింగిల్ సర్వీస్ తో మరియు కర్ణాటక రాష్ట్రరాజధాని బెంగళూరుకు 11 గంటలకు కుందుర్పి మీదుగా వెళ్లే బెంగళూరు సర్వీస్ లు సైతం ఇప్పటికే రద్దయి ప్రజలు నానాఇబ్బందులు పడుతున్నారు. గత 15 రోజులుగా ఉదయం సాయంకాలం నాగేపల్లిగేట్ వరకు వెళ్లాల్సిన ఫోర్ సింగల్ సర్వీస్ కు మంగళం పాడిన ఆర్టీసీ అధికారులు ఆసర్విస్ ను కేవలం శీగలపల్లి వరకు మాత్రమే నడుపుతున్నారు. అక్కడి నుండి మూడు కిలోమీటర్లు ఉన్న నాగేపల్లి గేటుకు మరియు సుధీర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులకు చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పెరుగుతున్న కంప్యూటర్ కాలానికి అనుగుణంగా,ప్రజాఅవసరాల దృష్ట్యా,ఆర్టీసీ సర్వీసులను పెంచాల్సిన అధికారులు ఉన్న సర్వీసులను క్రమేపీ రద్దు చేయటంతో అటు ఉద్యోగులకు,వ్యాపారులకు అన్ని రకాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాసమస్యల పై ఎప్పటి కప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు ప్రత్యేకచర్యలు తీసుకుని సంబంధిత ఉన్నతస్థాయి అధికారుల తో మాట్లాడి రద్దయిన సర్వీసులు పునరుద్ధరణకు కృషి చేస్తారని పై మండలాల ప్రజల ఆశీస్తున్నారు.





# శింగనమల సీహెచ్ సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని సీహెచ్ సీని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. మంగళవారం సీహెచ్ సీని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చిన రోగులతో సేవలు మరియు వైద్యుల సమయాల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్యులు 24-7 అందుబాటులో ఉన్నారని, సేవలు బాగా అందుతున్నాయని రోగులు తెలిపారు. వార్డుతో పాటు ఆసుపత్రిలోని అన్ని యూనిట్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రి చాలా చక్కగా మరియు బాగా నిర్వహించబడుతుందని మరియు సీహెచ్ సీ వైద్యుల సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి నుండి డిశ్చార్జ్ అయ్యేంతవరకు రోగుల సేవల కోసం నెక్స్ట్ జెన్ హాస్పిటల్ పోర్టల్ గురించి మెడికల్ ఆఫీసర్ డా.కే.రోహినాథ్‌ని అడిగి తెలుసుకున్నారు.
ఈ నెక్స్ట్ జెన్ యాప్ ద్వారా పేషెంట్ యొక్క పూర్తి సమాచారం గురించి తెలుసుకోవడం భవిష్యత్తులో సులభంగా మారుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సీహెచ్ సీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ భాస్కర్ ,వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# నేడు యాడికి పోలీస్ స్టేషన్లో 4 ద్విచక్రవాహనాలు వేలం

యాడికి, మేజర్ న్యూస్ : నేడు పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ నందు యాడికి పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో సీజ్ కాబడిన రికార్డ్స్ లేని 04 ద్విచక్ర వాహనాలను ఉదయం పది గంటల సమయంలో తాడిపత్రి ఆర్టిఓ సమక్షంలో వేలం వేయడం జరుగుతుంది. కనుక ఆసక్తి ఉన్న వారు ఎవరైనా సదరు వేలంలో పాల్గొని నాలుగు ద్విచక్ర వాహనాలను పొందవచ్చునని, రెండు ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిళ్ళు, ఒక షైన్ బండి, ఒక పల్సర్ మోటార్ సైకిల్ నిర్ణీత సమయంలో వేలంపాటలో పాల్గొని పై తెలిపిన మోటార్ సైకిల్ లను పొందవచ్చునని ఎస్సై తెలిపారు.

# జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్ కు కాలువ పల్లి విద్యార్థులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్ 2026 కు ఎంపిక అయినందునకు మా పాఠశాలకు గర్వకారణమని సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడు అన్నారు. మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు కృష్ణా నాయక్ మాట్లాడుతూ మా పాఠశాల నుండి జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవం 2026కు ఎంపికైన విద్యార్థులు టీ భరత్, వై శైలు, ఈ స్వాతి లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అలాగే మండలం నుండి ఈ కృష్ణ నాయక్ మార్గ దర్శకత్వంలో ఎన్నికైనందున విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రధానోపాధ్యాయురాలు ఎం ఉషారాణి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులు అప్రమత్తంగా ఉండాలి

### విడపనకల్ ఎస్సై ఖాజా హుస్సేన్



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా మిర్చి రైతులు అప్రమంతంగా ఉండాలని విడపనకల్లు ఎస్సై ఖాజా హుస్సేన్ సూచించారు. మంగళవారం ఎస్సై ఖాజా హుస్సేన్ మండలంలోని రైతుల పొలాల్లో ఉన్న మిర్చి దిగుబడులను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం మిర్చి పంట ధరలు ఆశాజనకంగా ఉండడంతో దొంగల బెడద పొంచి ఉందని, మిర్చి రైతులు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. రైతులు మిర్చి పంట దిగుబడులను తమ పొలాల్లో నిల్వ ఉంచుకున్నారని, పంటకు అమాంతం ధరలు పెరగడంతో దొంగలు ఆశ పడి రాత్రిళ్ళు మిర్చి పంట రాశుల దగ్గరికి వచ్చి చోరీకి పాల్పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పొలాల్లో వేసిన మిర్చి పంటను రాత్రికి రాత్రే తీసుకుపోవడానికి వెనకాడడం లేదని చెప్పారు. రైతులు తమ పంట రాశుల దగ్గర రాత్రిపూట కనీసం ఇద్దరు కాపలా ఉండే విధంగా జాగ్రత్తలు పాటించాలని, పంట పొలాల్లో కూడా ఒకరిద్దరూ కాపలా ఉంటే మేలన్నారు. ఇలాంటి దొంగతనాల నివారణకు రాత్రిపూట పోలీసులు గస్తీ, పెట్రోలింగ్ చర్యలు ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో రాత్రిపూట గుర్తు తెలియని, అనుమానాస్పద వ్యక్తులు కనబడితే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కష్టపడి మిర్చి పంటను పండించిన రైతు దగ్గర వ్యాపారులు, దళారులు పంటను కొనుగోలు చేసే సమయంలో తూకంలో, కొలతల విషయంలో ఎలాంటి మోసాలకు పాల్పడినా చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని విడపనకల్ ఎస్సై ఖాజా హుస్సేన్ హెచ్చరించారు.





# రీసర్వే పనులను వేగవంతం చేయాలి...

## జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**చక్రాయపేట గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్**

**శింగనమల సివిల్ సప్లై గోదాము తనిఖీ చేసిన జేసీ**

శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలం చక్రాయపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే పథకం కింద చేపట్టిన 4వ విడత రీసర్వే పనులను జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశీలించారు.రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చక్రాయపేట గ్రామంలో నాలుగవ విడత రీసర్వే పనులను చేపట్టడం జరుగుతోందని, ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా రీసర్వే పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో గ్రౌండ్ ట్రూ థింగ్, వెరిఫికేషన్, వ్యాలిడేషన్ పనులను పరిశీలించి, రీసర్వేపై రైతులతో జా యింట్ కలెక్టర్ మాట్లాడారు. రీసర్వే నోటీసులు సక్రమంగా జారీ చేశారా అంటూ ఆరా తీయగా, జారీ చేశారంటూ రైతులు తెలి పారు. రీసర్వేకు రైతులు సహకారం అందిం చాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రీసర్వేను వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఎడి రూప్లనాయక్, తహ శీల్దార్ శేషారెడ్డి,మండల సర్వేయర్ స్టీఫన్ వరకుమార్,రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ నారాయణ స్వామి,గ్రామ సర్వేయర్లు, రైతులు, పాల్గొన్నారు.

**సివిల్ సప్లై గోదాము తనిఖీ...:** శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న సివిల్ సప్లై గోదామును జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో స్టాకు నిల్వలను,ఇతర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఏవోగా రమణ

## బాధ్యతల స్వీకరణ



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా రమణ బాధ్యతలను స్వీకరించారు. పదోన్నతి పై ఏవోగా ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ఆయన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే ప్రధాన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఆయన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేశారు. కడప డెంటల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయనను పదోన్నతి కల్పించి అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఏవోగా నియమించిన నేపథ్యంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసుపత్రికి సంబంధించి అభివృద్ధి కార్యకలాపాలకు తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పనులు తనిఖీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్ మంగళవారం తనిఖీ చేశారు. ఉపాధి కూలీలు చేస్తున్న పనులను పరిశీలించారు. ఉపాధి పను లు చేసే కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించలేదు. ఎండ వేడిమికి ఇబ్బందులు గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణపై అవగాహన సదస్సు..

**పలు సూచనలు చేసిన నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు**



అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థలో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్ ఐఇసి ఆక్టివిటీస్ పై కమిషనర్ జస్వంత్ రావు, హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ నరసింహులు జిల్లా ఐఈసి కోఆర్డినేటర్ వెంకటేష్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అందరూ శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలకు, మేస్త్రీలకు స్వచ్ఛ సర్వేక్షణ గురించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా లోపాలను గుర్తించడం, ప్రణాళికలు తయారు చేయడం 100శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ చేయాలని, ఉదయం వర్కర్స్ మస్టర్కు వచ్చే టైం కు ప్రతి ఒక్కరు ఆప్రాన్ ధరించి విధుల కు హాజరుకావాల్సిందిగా సంబంధించిన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సదరు శానిటేషన్ ఇన్స్పెక్టర్లు కూడా ఈ విషయాన్ని పర్యవేక్షించాలని, ప్రతి శానిటేషన్ సెక్రటరీ కూడా తమ స్వర్ణ వార్డు పరిధిలో ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రతి శానిటేషన్ సెక్రటరీ కూడా తమ పరిధిలోని ఉన్న షాప్ యజమానులతో ట్రేడ్ లైసెన్స్ ఫీజును కలెక్ట్ చేయాలని ఆదేశించారు. దానికి తుది గడువు ఫిబ్రవరి 28 అయినందున ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని, సిబ్బంది అందరూ సమన్వయంతో కలిసి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేసి నగరాభివృద్ధికి కృషి చేయాలని కమిషన్ సూచిం చారు. సమీక్షా సమావేశంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు మేస్త్రిలు పాల్గొన్నారు.

# అంగన్వాడి పోస్టులకు 19నుంచి ఇంటర్వ్యూలు

## ఉరవకొండ సిడిపిఓ డా బిఎన్ శ్రీదేవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన అభ్యర్థినులకు ఈ నెల 19వ నుంచి 21వ తేదీ వరకు మూడు రోజులపాటు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. సంబంధిత వివరాలను సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి మంగళవారం వెల్లడించారు. 2025 డిసెంబర్ 22వ తేదీన వెలువడిన నోటిఫికేషన్ కు ఈ నెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఇంటర్వ్యూలు జరగనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కార్యకర్త, సహాయకురాలు పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి సంబంధిత కాల్ లెటర్ పంపినట్లు గుర్తు చేశారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు పదో తరగతి మార్కుల జాబితా, బదిలీ సర్టిఫికెట్, కులం, ఆదాయం, స్థిర నివాసం, ఆధార్, రేషన్ కార్డ్ తో హాజరుకావాలని సూచించారు. ఈ నెల 19వ తేదీ ఉదయం 9 గంటలకు అనంతపురం ఆర్ డి ఓ కార్యాలయం, 20వ తేదీ ఉదయం 9 గంటలకు కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయం, 21వ తేదీ ఉదయం 9 గంటలకు గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు దారులకు ముఖాముఖి ఉండునని సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు

# ఐక్యతా భావమే ఆ గ్రామానికి అసలైన శోభ

⏩ మొదటి పేజీ తరువాయి

**రూ.2 కోట్లతో హర హర అయ్యప్ప దేవాలయం నిర్మాణం**

గ్రామస్తులు, దాతలు సహకారంతో మండల కేంద్రంలో తాడిపత్రి జాతీయ రహదారి పక్కనే రెండు కోట్లతో హర హర అయ్యప్ప దేవాలయాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారు. అయ్యప్ప మాలధారణ భక్తులకు మాలలు వేసిన సమయంలో అన్నదాన కార్యక్రమాలు, భజన బృందాల కార్యక్రమాలు చేపడుతారు.



మా గ్రామ పంచాయతీలోని ప్రజలు దైవ కార్యక్రమము అంటే కులమతాలకు అతీతంగాను, ఆదర్శంగా ను కార్యక్రమాలలో పాల్గొంటారు. ఏ కార్యక్రమమైనా అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజల సహకారంతోనే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తాం.

**పార్వతి, మేజర్ పంచాయతీ ప్రస్తుత సర్పంచ్...**









**కన్నుల పండుగ గా బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం**

భక్తుల కోర్కెలను తీర్చే కొంగుబంగారం కొండమీద రాయుడు బ్రహ్మోత్సవాలు... ఆ గ్రామంలో పురవీధుల గుండా మేళ తాళాల ఊరేగింపులతో కన్నుల పండుగ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాల కార్యక్రమం అనంతరం రథోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. దేవరకొండపై అఖండ జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. దీనితోపాటు పురాతన ఆలయమైన శ్రీలక్ష్మి లక్ష్మీనారాయణ స్వామి ఆలయం వైకుంఠ ఏకాదశికి ప్రత్యేకించి అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అదేవిధంగా వీరభద్రస్వామి ఆలయం కూడా చాలా ప్రావీణ్యాన్ని సంతరించుకున్న ఆలయాల్లో ఈ ఆలయం ప్రధానమైనది

**రూ.40 లక్షలతో ముసలమ్మ తల్లి గుడి నిర్మాణం.**

బసిరెడ్డి కోడలు ముసలమ్మా... చరిత్ర పుటలలో చెరగని ముద్ర ముసలమ్మ త్యాగం.. ముసలమ్మ...గుర్తుగా గుడి 40లక్షలతో నిర్మాణం చేపట్టారు.

**మే 13న పెద్దమ్మ తల్లి దేవర**

27 సంవత్సరాల తరువాత బుక్కరాయసముద్రం మండల కేంద్రం లో మే 13వ తేదీన పెద్దమ్మ తల్లి దేవర ను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలోని గ్రామపెద్దలు,ప్రజలు కలిసి చర్చించి వేద పండితులు తో దేవర ముహూర్తాన్ని ఖరారు చేశారు.

గ్రామంలో ఏ దైవ కార్యక్రమమైన అంతా కలిసిమెలిసి చేస్తారు. ఇంత పెద్ద మేజర్ పంచాయతీ అయినప్పటికీ కట్టుబాట్లకు మాత్రం కట్టుబడే ఉంటారు జనం. ఇది దైవ సంకల్పంగానే భావిస్తాం.

**సాకే రమాదేవి, మాజీ సర్పంచ్.**



# 50% రాయితీతో మామిడి కాయల కవర్లు

## ఉద్యానాధికారి కృష్ణ తేజ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని మామిడి పంటను రక్షించుకోవడానికి మామిడి ఫ్రూట్ కవర్స్ 50% సబ్సిడీతో అందిస్తున్నామని ఉద్యాన అధికారి కృష్ణ తేజ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మామిడి పంట రక్షించుకోవడానికి మామిడి ఫ్రూట్స్ కవర్స్ వల్ల లాభాలను వివరిస్తూ ఉద్యాన శాఖ 50% రాయితీ అందిస్తున్నదని రైతులకు తెలియజేశారు. మామిడి ఫ్రూట్ కవర్లు వాడడం వలన రైతుకు మామిడిపండ్ల ఉత్పత్తిలో నాణ్యమైన అధిక దిగుబడి ఇచ్చే రక్షణ కవచమని, ఇది వాడడం వలన మంగు మచ్చలు, తేనె మంచు పురుగు మొదలగు వాటిని నియంత్రించి నాణ్యమైన పండ్ల దిగుబడికి తోడ్పడుతుంది. పిందె దశలో అనగా నిమ్మకాయ/ కోడిగుడ్డు పరిమాణంలో ఉన్నపుడు మంచి పిందెలను సంచిలో పెట్టి మూడు సెంటీమీటర్ల పైన తొడిమకు సంచికి ఉండే తీగను గాలి చొరపడకుండా కట్టాలి. ఇలా వాడడం వలన అధిక సూర్యరశ్మి నుంచి కాపాడుకోవడమే కాకుండా వడగండ్ల వాన నుండి కాపాడుతుంది. కాయ కుండే సహజ లక్షణాలను పెంచుతుంది తొడిమ దృఢంగా తయారై కాయ పరిమాణాన్ని పెంచుతూ దాని యొక్క సహజ రంగును కూడా పెంచుతుంది. తక్కువ కాలంలోనే పెరుగుదల సామర్థ్యాన్ని పెంచి అధిక దిగుబడి ఇస్తుంది. ఎక్కువ రోజులు పండు పాడవకుండా నిల్వ ఉంటుందని తెలియజేశారు. కనుక మామిడి రైతులు 50% రాయితీని (1 హెక్టారుకి, 15000/-) సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మరియు ఎస్సీ/ఎస్టీ/ఓసీ/బీసీ వారికి ఆర్కెవివై క్రింద రోటవేటర్స్, తైవాన్ స్ప్రేయర్స్, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ వీడర్లు, బ్రష్ కటర్స్ కూడా 40-50% రాయితీ కల్పిస్తున్నట్లు మరియు ఇతర రైతులు కొత్త తోటలు తదితర ఉద్యాన పథకాల రాయితీలను పొందాలంటే ఈ - పంట నమోదు తప్పనిసరి అని తెలియజేశారు.

# ప్రజలకు సేవ చేయడమే జీవిత లక్ష్యం








▸▸ మొదటి పేజీ తరువాయి

నెల్లూరు జిల్లాలో అక్కడి వనరులు ఇతర అంశాలతో కూడిన ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు తాను చేసిన కృషి నేడు ఫలితం చూపుతోందని అదే అంశాలను ఆధారంగా చేసుకుని జిల్లాలో ఉన్న వనరుల ఆధారంగా ఇక్కడి యువతకు ఉద్యోగాల కల్పన దానికోసం వారు చేయాల్సిన వివిధ టెక్నికల్ అంశాలను వారికి సూచిస్తూ వాటి ఆధారంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నారు.

## అనంతపురం జిల్లాలో ప్రధాన సమస్య ఏమిటి...

అనంతపురం జిల్లాలో ప్రధాన సమస్య నీరు..... జిల్లాలో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన వనరుగా మారింది. దీనికి అదనంగా మరో ప్రాజెక్టు అందుబాటులో ఉంటే జిల్లాకు పూర్తిస్థాయిలో నీటి కొరత తీరుతుంది. ఇందులో భాగంగా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రధానంగా నీటి సమస్య లేకుండా చేసేందుకు నిత్యం ఆయా శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహిస్తున్నాం. జిల్లాకు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ఎంతగానో దోహదపడుతోంది. తాగునీటి అవసరాల కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా నెలల తరబడి నీరు వస్తున్న నేపథ్యంలో అనంతపురం జిల్లాకు పూర్తిస్థాయిలో తాగునీటి కొరత తీరుతుంది. ఆయా ప్రాంతాలలో నీటి కొరత ఉన్నప్పటికీ దానిని అధిగమించేందుకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చాం. నీటి కొరతను పూర్తిగా నివారించేందుకు ప్రత్యేకంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షించేందుకు సమస్యను తీర్చేందుకు ఏర్పాట్లు చేసాం. ఇది మంచి ఫలితం అందిస్తోంది. జిల్లాలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాల్సిన బాధ్యతతో ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసి పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నాం.

## రెవెన్యూ పరంగా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు

అనంతపురం జిల్లాలో రెవెన్యూ కు సంబంధించి ప్రధానంగా ప్రతి సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రధానంగా రీ సర్వే అంశానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రధానంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశాం. ఆయా గ్రామాలలో నిర్వహించిన సమావేశాలు తమకు ఎంతగానో దోహదపడ్డాయి. ప్రధానంగా రీ సర్వేకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎవరికి ఇబ్బంది కలగకుండా సమస్య ఆత్మకమైన వాటికి కోర్టు పరిధిలో ఉంటే వాటిని వదిలి మిగతా వాటిని పరిష్కరించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నాం.

రెవెన్యూ కు సంబంధించి డిజిటల్ రికార్డుల వ్యవహారం అత్యంత విజయవంతంగా పూర్తి చేసేందుకు ఎంతో బాధ్యతగా తీసుకొని వాటిని పూర్తి చేసాం. అదేవిధంగా బేసిక్ రికార్డ్స్ ఆధారంగా వాటిని అత్యంత విజయవంతంగా పూర్తి చేశాం. ఈ ఆఫీస్ వ్యవహారానికి సంబంధించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆర్డిఓ కార్యాలయంలో ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు సిబ్బందికి సూచనలు అందించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలను జారీ చేశాం. ప్రస్తుతం ఆ వ్యవహారం విజయవంతంగా పూర్తి అవుతుంది. డిజిటల్ రికార్డుల ఆధారంగా రైతులకు భూమి కలిగిన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అత్యంత పకడ్బందీగా రికార్డులను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి తమ వంతు బాధ్యతలను అత్యంత విజయవంతంగా పూర్తి చేస్తున్నాం. దీనికి ఆయా శాఖల అధికారుల సహకారం కూడా ఎంతగానో తోడ్పడింది.

**ఇందులో భాగంగా పూర్తిగా ఆర్ ఓ ఆర్ సమస్యలు పూర్తిగా తగ్గాయి. 22 ఏ కేసులు కూడా తగ్గుముఖం పట్టాయి. ప్రధానంగా సివిల్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని ఆయాకోర్టుల పరిధిలో పరిష్కరించుకోమని వారికి సూచనలు చేస్తున్నాం. అందులో తమ పాత్ర కొద్ది శాతం మాత్రమే ఉండడంతో వాటిని కూడా అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.**

## ఇప్పటివరకు ఎక్కడెక్కడ విధులు నిర్వహించారు....

త్రివేంద్రంలో బీటెక్ చేస్తున్న సమయంలో చివరి ఏడాది సివిల్స్ రాశాను. కానీ అప్పుడు ఉత్తీర్ణత సాధించలేదు. కానీ ఒక ఏడాది పాటు కష్టపడి 2018 లో ఐఏఎస్ కు ఎంపికయ్యాను. తొలుత ఈస్ట్ గోదావరి అసిస్టెంట్ కలెక్టర్గా, పోలవరం ప్రాజెక్టు వద్ద అనంతరం ఐటిడిఏ కెఆర్ పురం వద్ద అసిస్టెంట్ కలెక్టర్గా పనిచేశాను. పార్వతీపురం జాయింట్ కలెక్టర్గా విధులు నిర్వహించారు. విశాఖపట్నంలోని కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్గా విధులు నిర్వహించారు. అనంతరం నెల్లూరు జిల్లా కలెక్టర్ గా అనంతరం అనంతపురం జిల్లా కలెక్టర్గా చేరాను.



## జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారు....

తాను జిల్లా కలెక్టర్గా వచ్చినప్పటి నుంచి ప్రత్యేకంగా రెవెన్యూ అదేవిధంగా నీటి వనరుల కల్పనకు ప్రత్యేక చొరవ చూపాము. ఇందులో భాగంగా ఆయా శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి సంబంధించి కారుణ్య నియామకాలను ఒక్కసారిగా 100 మందికి ఉద్యోగాలను కల్పించాం. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగుల సమస్య అధికంగా ఉంది. దానిని అధిగమించేందుకు ప్రభుత్వానికి నివేదికలు అందిస్తున్నాం. వారి చొరవతో ఉద్యోగులు పెద్ద ఎత్తున వస్తే తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నీటి వనరులకు సంబంధించి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలను పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్నాం.

జిల్లాలో ప్రధానంగా సోలార్ తోపాటు విండ్ పవర్ ఆధారంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఆదిశగా అడుగులు వేస్తున్నాం. ఇందులో భాగంగా రెన్యూవబుల్ ఎనర్జీ ఆధారంగా పెద్ద ఎత్తున పరిశ్రమలు కార్మాగారాలు ఏర్పాటు అవుతున్నాయి. దీనికోసం జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగయ్యే పరిస్థితి ఉంది. వీటి ఆధారంగానే జిల్లాలోని యువత టెక్నికల్ గా సిద్ధంగా ఉంటే వారికి ఉద్యోగ అవకాశాలు పెద్దగా ఉంటాయి. ఆయా పెద్ద కోర్సులతో పాటుగా తమకు ఉపాధి కల్పించేందుకు చిన్నచిన్న ఉపాధి కోర్సులలో నైపుణ్యం పొందడం ద్వారా వారు ఉద్యోగాలను సులువుగా సాధించేందుకు పెద్ద ఎత్తున అవకాశం ఉంటుంది. జిల్లాలో ఏపీహెచ్ఎన్ఎల్, రెన్యూవబుల్, అదాని లాంటి పెద్ద సంస్థలు జిల్లాలో తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. వాటిని కూడా అత్యంత ముందుకు తీసుకువెళ్లేందుకు చర్యలు చేపడుతున్నాం. వీటితోపాటుగా ప్రధానంగా జిల్లాలో అవసరమైన నీరు, రెన్యువబుల్ ఎనర్జీ, ప్రధాన రహదారులు మీద ప్రత్యేక దృష్టి పెట్టాం ఆ దిశగా అడుగులు వేస్తున్నాం. జిల్లాలో అభివృద్ధి సాధించాలంటే వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు అవకాశం ఉంటుంది. దీని ద్వారా జిల్లా రెవెన్యూ పెరగడమే కాకుండా ఇక్కడి స్థానికంగా ఉన్నటువంటి యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుగా లభిస్తాయి. వాటి దిశగానే ప్రభుత్వం కూడా కృషి చేస్తున్న నేపథ్యంలో ఇవి ఎంతగానో తోడ్పాటును అందిస్తాయి.

## జిల్లాలో ఏ అంశానికి సంబంధించి అభివృద్ధి చేయాలని చూస్తున్నారు..?



## నూతన కోర్సులకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు

ప్రధానంగా యువత ఐటిఐ పాలిటెక్నిక్ వంటి లాంగ్ టర్మ్ కోర్సులలో నైపుణ్యతను సాధించిన నేపథ్యంలో వారు షార్ట్ టర్మ్ కు సంబంధించిన చిన్న చిన్న కోర్సులను నేర్చుకోవడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున లభిస్తాయి. ఆయా ప్రైవేట్ ఏజెన్సీలు వీటిని ఏర్పాటు చేస్తున్నాయి. వాటిలో నైపుణ్యం సాధించడం ద్వారా యువతకు అవకాశాలు మెరుగ్గా లభిస్తాయి. ప్రధానంగా డ్రోన్ టెక్నాలజీకి సంబంధించి యువత చిన్నపాటి కోర్సులను నేర్చుకోవడం ద్వారా వాటిని వినియోగించే విధానాన్ని సమాజంలో వాటి వినియోగాన్ని అత్యంత చాకచక్యంగా చేయడం ద్వారా అధిక శాతం వారికి ఉద్యోగాలు లభిస్తాయి. నెల్లూరులో ప్రత్యేకంగా అక్కడి వనరులకు ఆధారంగా ఐటిఐ మరియు పాలిటెక్నిక్ లలో ప్రత్యేకమైన కోర్సులను ఏర్పాటు చేసి యువతకు అవకాశాలను కల్పించాం.

## జిల్లాలోని యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి..?

అనంతపురం జిల్లాలోని యువతకు ప్రధానంగా తాను సూచించే ప్రధాన అంశం ఏమిటంటే నైపుణ్యత కలిగిన విద్యను నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలను త్వరితగతిన సాధించుకోవచ్చు. ఇందులో భాగంగా విద్యతో అదనంగా నైపుణ్య శిక్షణ అవసరమని కోరుకుంటున్నాం. బేసిక్ స్కిల్స్ ఆధారంగా పెద్ద ఎత్తున అవకాశాలు లభిస్తాయని విషయాన్ని తెలుసుకున్నవారు వాటి దిశగా ముందుకు అడుగులు వేయాలని కోరుకుంటున్నాం. ప్రధానంగా రెన్యూవబుల్ ఎనర్జీ, బ్యాటరీ సెక్టార్ విండ్ పవర్ లలో అవకాశాలు పెద్ద ఎత్తున లభిస్తున్నాయని యువత తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంది. వాటి ఆధారంగా వచ్చే నైపుణ్యత కలిగితే త్వరితగతిన వారికి ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా లభిస్తాయి. వీటిలో భాగంగా ప్రధానంగా టెక్నీషియన్స్ అవసరం పెద్ద ఎత్తున ఉంది. వాటి ఆధారంగా నైపుణ్యతను సాధించగలిగితే యువత తమ ఉద్యోగాలను వేగవంతంగా సాధించుకునేందుకు అవకాశం ఉంటుంది.

## జిల్లాను విద్యలో ప్రథమ ర్యాంకులో నిలిపేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అనంతపురం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రధానంగా కృషి చేస్తున్నాం. ఇందులో భాగంగా స్లిప్ టెస్ట్ ల నిర్వహణ తోపాటుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విధంగా నిత్యం విద్యార్థుల ఇల్ల సందర్శన కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేయాలని ఆదేశాలు జారీ చేశాం. వాటి ఆధారంగా సంబంధిత విద్య అధికారులు ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థుల ఇళ్లను సందర్శించి ఎప్పటికప్పుడు నివేదికలను అందిస్తున్నారు. అదేవిధంగా పరీక్షలకు సంబంధించిన నివేదికల ఆధారంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని వారికి పరీక్షలు అంటే భయం పోగొట్టే విధంగా పరీక్షలలో అత్యుత్తమంగా రాణించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరిస్తూ విద్య శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించడమే కాకుండా వారికి సూచనల ద్వారా వేగవంతంగా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా అడుగులు వేయాలని సూచనలు చేస్తున్నాం. అదేవిధంగా జిల్లాలో పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి విజయం సాధించాలని వారికి ఎలాంటి భయం లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రణాళికలను సిద్ధం చేసి వాటి ఆధారంగా ముందుకు సాగుతున్నాం.





## పాలమిత్రల అవగాహన శిబిరం

### -మెరిట్ విద్యార్థులకు 20 వేల స్కాలర్ షిప్

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** జైకాసంస్థ సహ కారంతో శ్రీజ డైరీ ఆధ్వర్యంలో మండలం లోని మహమ్మదాబాద్ క్రాస్ ప్రాంతంలో పాలమిత్రల కోసం రిఫ్రె ష్మెంట్, అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి శ్రీజ డైరీ ఏరియా ఆఫీసర్ సాంబశివారెడ్డి, సూపర్వైజర్ హరీష్ నాయుడు, పిఐబి ఎగ్జిక్యూటివ్ సహదే వరెడ్డి ముఖ్య అతిథు లుగా హాజర య్యారు.ఈ సందర్భంగా పాల మిత్రల బాధ్యతలు, నాణ్యమైన, స్వచ్ఛ మైన పాల సేకరణలో పాటించాల్సిన ప్రమాణాలు, పరిశుభ్రత చర్యలు, పాల నిల్వ విధానాలు వంటి అంశాలపై విపులంగా వివరించారు. రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచు కుని పశువులకు తగిన ఆహారం, తాగునీరు, షెడ్లలో గాలి ప్రసరణ, వ్యాధి నివారణ చర్యలు వంటి అంశాలపై అవగాహన కల్పిం చారు.పిఐబి ఎగ్జి క్యూటివ్ సహదేవరెడ్డి మాట్లాడుతూ, ఎన్‌డీడీబీ సహకారం తో శ్రీజ డైరీ ద్వారా 10వ తరగతి, ఇంటర్మీ డియట్‌లో 65 శాతం పైగా మార్కులు సాధించిన పాల ఉత్పత్తిదారుల కుటుంబాల విద్యా ర్థులకు రూ.20,000 స్కాలర్షిప్ అందించ నున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.కార్యక్రమం ముగింపులో ఏరియా ఆఫీసర్ సాంబశివారెడ్డి పాల మిత్రలకు ఎగ్జిక్యూటివ్ బ్యాగులు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఎం.బి. క్రాస్ పరిధిలోని అన్ని పాల మిత్రలు సూపర్వైజర్ హరీష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతు పాద సేవ మహోత్సవం..

### శ్రీవారి సేవకులకు చిరు సత్కారం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** గుత్తి రోడ్డు సోము దొడ్డి సమీపంలో గల హనుమంతు మొక్కల దాత కార్యాలయంలో మంగళవారం రైతు పాద సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కల దాత హనుమంతు మాట్లాడుతూ రైతు పాద సేవ కార్యక్రమంలో రైతులతో పాటు తులసి, ఉసరి ఎన్నో మొక్కలు అనంతపురం పట్టణంలో ఉచితంగా పంపిణీ చేసిన శ్రీవారి సేవకులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో శ్రీవారి సేవకులు ఆళ్లగడ్డ రాము, శ్రీనివాస్, శివ, ప్రకాష్, సురేష్, రామ్ శేషు, అనిల్, ప్రసాద్ ,సుంకు రెడ్డి, నాగరాజు తదితరులు మొమెంటోలు అందుకున్నారు.

## మృతుడి కుటుంబానికి రూ. 50 వేలు ఆర్థికసాయం



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకల వాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎస్. కిరణ్ మంగ ళవారం మృతుడు ఎం. నాగరాజు కుటుంబానికి రూ. 50 వేలు ఆర్థికసాయం చేశారు. కాళసముద్రంకు చెందిన నాగరాజు గత డిసెంబర్ 25న కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ళ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. అందుకు గాను కిరణ్ తన వంతు సాయంగా మృతుడి భార్య లక్ష్మీదేవి, కుమా రుడు చంద్రశేఖర్ కు రూ. 50 వేలు చెక్కును అందజేశారు. కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగించే నాగరాజు మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పో యిందని, తనవంతుగా ఈ ఆర్థికసాయం చేసినట్లు ఆయన తెలిపారు.

## డివిజన్ పరిధిలో దరఖాస్తు చేసుకొన్న 58 మంది అంగన్వాడి కార్యకర్త, ఆయాలకు ఇంటర్వ్యూలు

### ఆర్డీవో వసంత బాబు



**కళ్యాణదుర్గం టౌనమేజర్ న్యూస్:-** రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి కళ్యాణదుర్గం, కంబదూరు,కనేకల్, రాయదుర్గం ప్రాజెక్టులు, ఉరవకొండ ప్రాజెక్టులోని బెలుగుప్ప మండలం అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలకు దరఖాస్తులు నమోదు చేసుకున్నటువంటి 58 అభ్యర్థులుకు ఈ నెల 20 న ఇంటర్వ్యూను కళ్యాణదుర్గం ఆర్డీవో ఆఫీస్ లో ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి కనుక సంబంధిత అభ్యర్థులు ఉదయం 9 గంటలకు ఆర్ డి ఓ ఆఫీస్ నందు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరుకావలెను ఆర్డీవో వసంత బాబు తెలిపారు.

### జిల్లేడు బండ రిజర్వాయర్ వేగవంతానికి

# కీలక చర్చలు

- జిల్లేడు బండ రిజర్వాయర్ ప్రాజెక్టు పురోగతిపై మంత్రి రామానాయుడుతో చర్చించిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- 23 వేల ఎకరాలకు సాగునీరు... ప్రాజెక్టు పురోగతిపై మంత్రుల సమీక్ష
- నిధులు అడిగే వారిని చూశాను...
  కానీ ఫలితాలు ఆలోచించే నాయకుడు సత్యకుమార్
- మంత్రి రామానాయుడు ప్రశంసలు



**శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అసెంబ్లీ లాబీలో మంగళవారం జల వనరుల శాఖ మంత్రి నిమ్మకాయల రామా నాయుడుతో శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం జిల్లేడు బండ రిజర్వాయర్ ప్రాజెక్టు పురోగతి గురిశీచి చర్చించారు. హంద్రీ--నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన జిల్లేడు బండ రిజర్వాయర్ ద్వారా సుమారు 23 వేలా ఎకరాలకు సాగునీరు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు మొత్తం 2.41 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కల్పించే అంశంపై సమగ్రంగా చర్చించారు. ఇప్పటికే సుమారు రూ.200 కోట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ మంజూరు అయిన నేపథ్యంలో, మిగిలిన నిధులు విడుదల చేసి ప్రాజెక్టును వేగవంతం చేయాలనే అంశం వారి మధ్య ప్రధా నంగా ప్రస్తావనకు వచ్చింది. విడుద లయ్యే నిధులను సమర్థవంతంగా వినియోగించి ఎంత మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందో, ప్రాంతీయ అభివృద్ధికి ఎలా దోహదపడు తుందో మంత్రి సత్య కుమార్ యాదవ్ మంత్రి రామానాయుడుకు వివరించారు. గత ప్రభుత్వ కాలంలో వ్యక్తిగత ప్రయోజనాల కారణంగా జరిగిన లోపాలను కూడా చర్చలో ప్రస్తావిస్తూ, ప్రాజెక్టు పూర్తయితే సుమారు 1.50 లక్షల మందికి సాగునీటి లాభం, 5 లక్షల మందికి తాగునీటి ప్రయోజనం కలుగుతుందని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు.మంత్రి సత్య కుమార్ ను అభినందించిన రామానాయుడు, మంత్రి రామానాయుడు స్పందిస్తూ ఇప్పటివరకు నన్ను ఇన్ని కోట్లు ఇవ్వండి అని మాత్రమే అడిగిన వారినే చూశాను... కానీ విడుదలైన నిధులను ఎలా వినియోగించాలి, దాని ద్వారా ఎంతమందికి లాభం చేకూరుతుంది, భవిష్యత్ అభివృద్ధి దిశ ఏమిటి అని ఆలోచించి వివరంగా చర్చించిన తొలి వ్యక్తి మీరు అంటూ మంత్రి సత్య కుమార్ యాద వ్ ని ప్రశంసించారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగే నాయకత్వానికి ఇది నిదర్శనమని రామానాయుడు అభిప్రాయపడ్డారు.

# నేరాలకు అడ్డుకట్ట వేయండి..

### కొత్తచెరువు ఆఫ్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పుట్టపర్తి డిఎస్పీ ..



**కొత్తచెరువు మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం కొత్తచెరువు ఆఫ్ గ్రేడ్ పోలీస్ స్టేషన్,పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసుల్లో, పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. కొత్తచెరువు మండలంలో నేరాలు యొక్క పరిస్థితులపై సీఐ మారుతి శంకర్ తో ఆరాతీశారు.పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని,ఎప్పటికప్పుడు కేసులపై సమీక్ష చేయాలన్నారు.

### పోలీస్ అధికారులతో నేర సమీక్ష..

కొత్తచెరువు,బుక్కపట్నం ,పుట్టపర్తి అర్బన్, రూరల్ సి ఐ,ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ గారు మాట్లాడుతూ.. పుట్టపర్తి సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. డ్రోన్ తో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పేకాట, గంజాయి మహిళా నేరాలు కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. గ్రామాలకు వెళ్లి ప్రజలకు నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. రౌడీ షీటర్ల పై నిఘా ఉంచాలని సూచించారు. సిబ్బంది నిబద్ధత పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పి గారి తో పాటు, సి ఐ మారుతి శంకర్, ఎస్సైలు శ్రీనివాసులు ,నారాయణరెడ్డి ఏఎస్ఐ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

### కంద్రీయ విద్యాలయ సంఘం సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** హిందూపురం నియోజకవర్గ పరిధిలోని పాలసముద్రంలో విద్యాలయ నిర్వహణ సంఘం సమావేశం మంగళ వారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే వీఎంసి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కలెక్టర్.. విద్యాలయ ప్రిన్సిపాల్, కమిటీ సభ్యులు పాల్గొ న్నారు. సమావేశంలో విద్యాప్రమాణాల మెరుగుదల, పరిపాలన వ్యవస్థ బలో పేతం, ఆర్థిక నిర్వహణ, నిధుల సమీ కరణ వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ అంశాలపై ప్రిన్సిపాల్ వివరంగా నివేదిక సమర్పించి, గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతిని సభ్యులకు వివరించారు.జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సమావేశానంతరం పాఠశాల తరగతి గదులు, ఇతర సదుపా యాలను పరిశీ లించి, విద్యాలయ అభివృద్ధి కోసం ప్రిన్సిపాల్, ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులకు విలువైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. విద్యా ర్థుల్లో హిందీ, ఇంగ్లీష్ భాషలలో ప్రవాహం పెంపొం దించడం, గణిత నైపుణ్యాలను మెరుగుపరచడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అదేవిధంగా పాఠశాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థు లకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొ న్నారు.గత ఆరు నెలల్లో విద్యాలయం సాధించిన విశేష విజయాలను కలెక్టర్ అభినం దించారు. సాంస్కృతిక కార్య క్రమాలు, క్రీడలు, సంగీతం, బ్యాండ్ పార్టీ, భాషా నైపుణ్యాలు తదితర రంగాల్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను ప్రశంసించారు. పాఠశాలలో నిర్వ హించిన అన్ని కార్యక్రమాల సమగ్ర నివేదికను న్యూస్ లెటర్ రూపంలో విడుదల చేసి, విద్యాలయ పురోగతికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సమావేశం విద్యాలయ అభివృద్ధికి మరింత ప్రేరణనిచ్చే విధంగా విజయ వంతంగా ముగిసింది.

## ఆల్బెండ్ జోల్ గుళికలు పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ గుణపాటి శ్రవణ్ కుమార్ , నాజీనీన్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులాపురం గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు జాతీయ నులి పురుగుల నివారణ కొరకు ఆల్బెండ్ జోల్ గుళికలు విద్యార్థులకు అందించినట్లు హీరేహాళ్ వైద్యాధికారి శ్రావణ్ కుమార్, నాజీనీన్ పేర్కొన్నారు.. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సంవత్సరం నుంచి 19 సంవత్సరాల పిల్లలకు,, అంగన్వాడీ, మరియు ప్రాథమిక, ప్రాథమికోన్నత, పాఠశాలలో ఆల్బెండ్ జోల్ గుళికలు వేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు... ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, శ్రావణి, ఎంఎల్పిహెచ్ మల్లిక, ఆశా వర్కర్లు పద్మావతి యశోద పాల్గొన్నారు.

# నీటి చౌర్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ధర్మవరం చెరువుల నింపుదలకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి**
**- అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** నీటి చౌర్యాన్ని అడ్డుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. అవసరమైతే పోలీసు బందోబస్తును ఏర్పాటుచేసి, ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులన్నింటిని నింపేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. జిల్లాల కలెక్టర్లతో మంత్రి సత్యకుమార్ మంగళవారం ఫోన్ ద్వారా మాట్లాడారు. ధర్మవరం నియోజకవర్గంలోని పీఏబీఆర్ (పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్) రైట్ కెనాల్ ద్వారా చెరువులను నింపే విషయమై వారితో చర్చించారు. సోర్స్ వద్ద 600 కూసెక్కులు విడుదల అవుతుండగా, మన్నీల వద్ద కు వచ్చే సరికి కేవలం 65 కుసెక్కేలే వస్తుందని, సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరు కలెక్టర్లు దీనిపై సంయుక్త సమావేశం నిర్వహించుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా వారబంది నిర్వహించి కింద ఉన్న గ్రామాలకు న్యాయం చేయాలన్నారు. పైన వాటర్ డైవర్షన్ జరుగుతున్నందున స్పెషల్ పోలీస్ లను బందోబస్త్ ఏర్పాటు చేసిన నీటి చౌర్యం ఆపాలని జిల్లా ఎస్పీకి చెప్పారు. సంబందిత శాఖల అధికారులు ధర్మవరం నియోజకవర్గంలో చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలోని రైతులందరికీ సాగునీటిని అందించి తన పొలాలను సస్యశ్యామలం చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకు రెండు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకొని చెరువులన్నీ నింపేలా చొరవ చూపాలన్నారు.

# విస్తృతంగా నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

**- విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తాడిమర్రి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో సమగ్ర ఆరోగ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 1 సంవత్సరం నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర పరిశుభ్రత, హ్యాండ్ వాష్ పద్ధతులపై వైద్యాధికారి డా హరిత ప్రత్యేక అవగాహన కల్పించారు. పిల్లలలో నులి పురుగులు ఏర్పడటానికి కారణాలు, వాటి వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను వివరించారు. అలాగే భోజనం ముందు చేతులు కడుక్కోవడం, మరుగుదొడ్ల వినియోగం, గోర్లు చిన్నగా కత్తిరించుకోవడం, శుభ్రమైన నీరు మాత్రమే తాగడం వంటి అలవాట్లను పాటించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. మండలంలో మొత్తం 3993 మంది విద్యార్థులను లక్ష్యంగా పెట్టుకోగా, అందులో 2308 మందికి మాత్రలు పంపిణీ చేయబడినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మిగిలిన విద్యార్థులకు త్వరలోనే మరో విడతలో మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది , లక్ష్మీ దేవి రామ్ కుమార్ జానకి రామ్ , హర్ష వర్ధన్, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.

## నులిపురుగుల మాత్రల పంపిణీ



**రాప్తాడు మేజర్ న్యూస్ :** వేసవికాలం మొదలవుతుందని విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించి వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు . మంగళవారం ప్రాథమిక వైద్యాధికారి శివకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేసే కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో విజయలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆల్బెండజల్ మాత్రల వలన విద్యార్థులలో రక్తహీనత , పోషకాహార లోపం ఉండదని విద్యార్థులకు ఆకలి బాగా వేస్తుందని అదేవిధంగా జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని అన్నారు అనంతరం వైద్యాధికార శివకృష్ణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో ఈ నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున , హెచ్ఎం రాజేశ్వరి , డిప్యూటీ ఎంపీడీవో అచ్యుతానంద, అశోక్ బాబు, సి హెచ్ శివప్రసాద్ వైద్య సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**- డిప్యూటీ డిఎంహెచ్వో డా.చెన్నారెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో డిప్యూటీ డి ఎం ఎల్ హెచ్ ఓ డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం గావించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం డివిజన్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్ నందు, కాలేజుల యందు గల పిల్లలకు, అంగనవాడి పిల్లలకు ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు మింగించడం జరిగిందన్నారు. ధర్మవరం డివిజన్లోని మొత్తం పిల్లలు 80,418 గాను 72325మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం అన్నారు. హాజరు గాని పిల్లలందరికీ ఫిబ్రవరి 24 తేదీన మాపప్ డే రోజున వేయడం జరుగుతుంది అని తెలిపారు. ఎన్ డి డి ప్రోగ్రామును విజయవంతం చేసినందుకు డాక్టర్స్ కు,వైద్య సిబ్బందికి, అంగన్వాడి సిబ్బందికి టీచర్స్ కు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిమ్మమాంబ హుండీ ఆదాయం రూ.3.62 లక్షలు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని తిమ్మమ్మమర్రిమాను వద్ద మూడురోజుల పాటు తిమ్మమ్మ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాలు ఈ ఏడాది ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించారు. ప్రజలు, భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు.. ఉత్సవాలు తిలకించారు. సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు హుండీ ఆదాయం లెక్కింపు చేపట్టారు. రూ. 3.62 లక్షల రూపాయలు హుండీ ద్వారా ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెంకటనారాయణ, నారాయణస్వామి, సర్పంచ్ విష్ణుమూర్తి, ఉపసర్పంచ్ యోగేశ్వర, లేపాక్షి, చంద్రశేఖర, శ్రీనివాసులు, కేశవ తదితరులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




**రాప్తాడు మేజర్ న్యూస్ :** అనంతపురంలో ఆర్ ఆర్ బి పరీక్ష రాయడానికి వస్తు దిలీప్ కుమార్ (24) అనే ఎలక్ట్రికల్ ఇంజనీర్ ద్విచక్ర వాహనంలో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మరూరు టోల్గేట్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుందని పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల మేరకు అనంతపురం నారాయణపురం ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాసులు కుమారుడు దిలీప్ కుమార్ కర్ణాటకలోని దొడ్డబల్లాపూర్ లో ఒక ప్రైవేట్ కంపెనీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తుండేవాడు . అనంతపురం నగరంలో ఆర్ ఆర్ బి పరీక్ష రాయడానికి దొడ్డబల్లాపూర్ నుండి మంగళవారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనంలో అనంతపురం కి వస్తూ ఉండగా మార్గమధ్యలో మరూరు టోల్గేట్ సమీపంలో అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా పడింది అని ఈ ఘటనలో దిలీప్ కుమార్ తీవ్ర గాయాల పాలయ్యాడు . వెంటనే చికిత్స నిమిత్తం స్థానికులు పోలీసులు 108 ద్వారా అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ దిలీప్ కుమార్ మృతి చెందాడు అని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

## రైతులకు స్ప్రింక్లర్స్ పంపిణీ..

**టింబక్టు కలెక్టివ్ ఎక్జికరీర్యిటివ్ డైరెక్టర్ సుకన్య**



**రామగిరి మేజర్ న్యూస్:** టింబక్టు కలెక్టివ్ సంస్థ చెలిమి కార్యక్రమంలో బాగంగా మంగళవారం రైతులకు స్ప్రింక్లర్స్ పంపిణీ చేశారు. చెలిమి కార్యక్రమం తో గ్రామాల పరిధి లో బలమైన ప్రజా సంఘాలు ని ఏర్పాటు చేసి వాటి ద్వార నీటి వనరుల మరమ్మత్తులు మరియు సేంద్రియ వ్యవసాయం నిర్వహణ చేస్తున్నది. తక్కువ నీటితో వ్యవసాయం చేయాలి అని ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమం చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో టింబక్టు కలెక్టివ్ సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన ఈ ఇన్ పుట్ ని ఉపయోగించుకొని పంటలు సేంద్రియగా పండించాలి అని పిలుపును ఇచ్చారు . రామగిరి మండలం లోని పోలేపల్లి మరియు దుబ్బరాలపల్లి గ్రామంకి మొత్తం 16 మందికి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో టింబక్టు కలెక్టివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య ,రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ మేనేజర్ పేరూరి శ్రీకాంత్ మరియురాయల సీమ వాటర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కె.రవి మరియు కల్పవల్లి స ఈవో చిరంజీవి, కార్యకర్త ముత్యాలప్ప, ఉక్కడం రవి,కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ వెంకట రెడ్డి, వసుంధర,వెన్నెల రైతులు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## కేంద్రీయ విద్యాలయ నిర్వహణ సంఘం సమావేశం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కేంద్రీయ విద్యాలయ పాలసముద్రంలో విద్యాలయ నిర్వహణ సంఘం (వీఎంసి) సమావేశం మంగళవారం ఉదయం 10గంటలకు ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి సత్య సాయి డిస్ట్రిక్ట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే వీఎంసి చైర్మన్గా వ్యవహరిస్తున్న కలెక్టర్, విద్యాలయ ప్రిన్సిపల్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిపాలన వ్యవస్థ బలోపేతం, ఆర్థిక నిర్వహణ మరియు నిధుల సమీకరణ వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ అంశాలపై ప్రిన్సిపల్ వివరంగా నివేదిక సమర్పించి, గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతిని సభ్యులకు వివరించారు. విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, సంగీతం, బ్యాండ్ పార్టీ, భాషా నైపుణ్యాలు తదితర రంగాల్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను ప్రశంసించారు. ఈ సమావేశం విద్యాలయాభివృద్ధికి మరింత ప్రేరణనిచ్చే విధంగా ముగిసింది.

## సామాజిక దురాచారాలపై ప్రజలకు అవగాహన..

**ఫ్లెక్సీలు పోస్టర్లతో ప్రచారం - టూ టౌన్ సీఐ రెడ్డప్ప**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హైకోర్టు ఆదేశాలు, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీ కేతిరెడ్డి కాలనీ, ఎల్ వన్, ఎల్ టు, ఎల్ 3 ప్రదేశాలలో గోడలపై పోస్టర్లు, ముఖ్యమైన ప్రధాన కూడలి వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా చట్టపరిధిలో జీవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అనంతపురంలో ఎండు గంజాయి

# అక్రమ రవాణా భగ్నం

**కిలోకు పైగా గంజాయితో వ్యక్తి అరెస్ట్!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అనంతపురం జిల్లా యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ శాఖ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ విభాగాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి అనంతపురం రూరల్ మండలం ఎన్.టి.ఆర్ కాలనీకి చెందిన షికారి పరశురామ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతను మోటార్ సైకిల్‌పై తెల్లటి ప్లాస్టిక్ సంచిలో సుమారు ఒక కిలో రెండు వందల ముప్పై గ్రాముల ఎండు గంజాయిని తీసుకెళ్తుండగా పట్టుకున్నారు. టీ.వి. టవర్ పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో అధికారులు అప్రమత్తమై అతన్ని పట్టుకున్నారు. విచారణలో అతను కర్నూలు జిల్లా డోన్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి ఒక కిలోన్నర గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. ఒక్కో ప్యాకెట్‌ను రెండు వందల రూపాయల



చొప్పున అమ్ముతున్నట్లు వెల్లడించాడు. అతని వద్ద నుంచి ఎండు గంజాయిని, అలాగే రవాణాకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. సత్యనారాయణతో పాటు ఉప ఇన్స్పెక్టర్లు జయనరసింహ, జాకీర్, సిబ్బంది ఉస్మాన్, రమేష్, కిరణ్ పాల్గొన్నారు. మాదకద్రవ్యాలపై చర్యలు మరింత కఠినంగా కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

### నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

# ఉచిత కంప్యూటర్ శిక్షణ

**బుక్కపట్నం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడ్ యాప్ సంయుక్తంగా కస్టోమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ వాయిస్ నాన్ వాయిస్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం స్కిల్ హబ్ లో ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్‌వి రవికుమార్ మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరి కృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు ఆసక్తి ఉన్న యువతి యువకులు తమ ఆధార్ లింక్ కలిగినా మొబైల్ నెంబర్ కలిగి ఉండాలి. కోర్సు కాల పరిమితి 3 నెలలు ఉంటుందని ఆసక్తి కలవారు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ను 7981541994సంప్రదించాలని తెలియజేశారు.

### " సీమ మీదుగా రాక్సౌల్ కు ప్రత్యేక రైళ్లు.."

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రఖ్యాత ఆధ్యాత్మిక నగరాలైన తిరుపతి–రక్సౌల్ మధ్య యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి రాక్సౌల్ వెళ్ళే నంబర్ 07051 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 21,28, మార్చి 07 తేదీల్లో శనివారాల్లో ఉదయం 08:15 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 01:30 గంటలకు రాక్సౌల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాక్సౌల్ నుండి తిరుపతి వెళ్ళే నంబర్ 07052 ఎక్స్ ప్రెస్ ఈనెల 24, మార్చి 03,10 తేదీల్లో మంగళవారం ఉదయం 08: 30 గంటలకు రాక్సౌల్ నుండి బయలుదేరి గురువారం సాయంత్రం 06:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు మార్గమధ్యం లో తెలుగు రాష్ట్రాలలో రేణిగుంట,రాజంపేట, కడప,ఎర్రగుంట్ల,తాడిపత్రి,గుత్తి,గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు,క్రిష్ణా, తాండూరు, వికారాబాద్,లింగంపల్లి, సికింద్రాబాద్,చర్లపల్లి, కాజీపేట,పెద్దపల్లి, మంచిర్యాల,సిర్పూర్ కాగజ్ నగర్ లతోపాటు ప్రముఖ పట్టణాల మీదుగా తిరుపతి–రాక్సౌల్ మధ్య తిరుగుతుంది.



### ప్రభుత్వ గొర్రెల క్షేత్రాన్ని సందర్శించిన

# జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** పెనుకొండలోని ప్రభుత్వ గొర్రెల క్షేత్రంను మంగళ వారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సందర్శిం చారు. గొర్రెల పెంపకం క్షేత్రం విస్తీర్ణం, గొర్రెల సంఖ్య ఏమైనా సాంకేతిక పద్ధతులు వాడుతున్నారా వంటి విషయాలు అరా తీశారు. గొర్రెలక్షేత్రం ఏర్పాటు ఎప్పుడు చేసిన లక్ష్యాలు ఏమి టి అని అడిగి తెలుసుకున్నారు. గొర్రెలక్షేత్రం విస్తీర్ణం నుండి మెడికల్ కాలేజీ, ఎంబిజి కాల నీలకు ఎంత విస్తీర్ణం కేటాయించారో రెవెన్యూ అధికారుల ద్వారా కలెక్టర్ ఆరా తీశారు.అలాగే ప్రస్తుతం గొర్రెలక్షేత్రం క్రింద ఉన్న విస్తీర్ణం ను అన్యాక్రాంతం కాకుండా కాపాడు టకు పలు సూచనలు చేశారు. సెల్వికల్చర్ ను చేపట్టి చెట్ల సంఖ్య ను పెంచుటకు గల అంశాలను పరిశీలించాలని సూచిం చారు.ఉపాధి హామీ పథకం క్రింద ఏమైనా చెక్ డ్యామ్ ల నిర్మాణం అవకాశా లను పరిశీలించి నివేదిక తయారు చేయాలనీ సూచిం చడం జరిగింది. గొర్రెల క్షేత్రం చుట్టూ రక్షణ కొరకు కంచె ఏర్పాటుకు అంశా లను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధి కారులు యన్ .శుభదాసు, కాంతమ్మ, డిప్యూటీ డైరెక్టర్ గొర్రెలక్షేత్రం పెనుకొండ నాగేంద్ర పశువైద్యాధికారి , గంగాధర్, పెనుకొండ తహశీల్దార్ స్వాతి పాల్గొన్నారు.

### మురడి ఆంజనేయస్వామి ఆలయ ముఖ్య ప్రకటన

**స్థానిక ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయ నూతన నిర్మాణం కొరకు ప్రజల అభిప్రాయాలు, భక్తులు సూచనలు, సలహాలు, ఇవ్వడానికి ఆలయ అభివృద్ధి అధికారి కే. నరసింహారెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.. బుధవారం ఉదయం 10 గంటలకు ఆంజనేయస్వామి ప్రాంగణం నందు, నూతన ఆలయ అభివృద్ధికి, పలు సూచనలు సహకారం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు...

### ఎంజేరు సిద్దేశ్వర స్వామి అగ్నిగుండ మహోత్సవంలో పాల్గొన్న

## రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

**అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 17:** మండల పరిధిలోని హేమావతి గ్రామ నందు పురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీ ఎంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అగ్నిగుండ మహోత్సవంలో




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యులతో కలిసి అగ్నిగుండంలో ధూపం వేసి అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరే గౌడు మరియు తోటి సభ్యులతో కలిసి ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఆయనతోపాటు మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురంలో విషాదం!!

**కొడుకును కాపాడబోయి తల్లి ప్రాణాలు కోల్పోయింది**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** కొడుకు వివాహేతర సంబంధం గొడవలో అడ్డొచ్చిన తల్లి మృతి.. కొవ్వూరు నగర్‌లో హృదయవిదారక ఘటన అనంతపురం పట్టణంలోని కొవ్వూరు నగర్‌లో ఓ హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది. కొడుకు ఇమ్రాన్‌కు ఉన్న వివాహేతర సంబంధం విషయం వెలుగులోకి రావడంతో, బాధిత మహిళ బంధువులు ఇమ్రాన్‌పై దాడి చేశారు. ఈ దాడిని ఆపేందుకు తల్లి గౌసియా మధ్యలోకి రావడంతో, ఆమెపై కూడా తీవ్రంగా దాడి జరిగింది. దాడిలో తీవ్ర గాయాలపాలైన గౌసియా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. కొడుకు తప్పిదానికి తల్లి బలైన ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### బూత్ స్థాయిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేద్దాం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో ముఖ్యంగా బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పనిచేయాలని టీడీపీ మండల పరిశీలకుడు రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ మెంబర్ సభావత్ సోమ్లా నాయక్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎర్ర వంక పల్లి , చారు పల్లి, బడవాండ్లపల్లి గ్రామాలలోని 139, 141 బూత్ లలో మండల కన్వీనర్ మైలే శంకర, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంజు రెడ్డిలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలతో సమావేశమై స్థానిక పరిస్థితులపై చర్చిం చారు.యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, బూత్ కో కన్వీనర్లు, కుటుంబ సాధికార సారథులు అందరూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన "మై టీడీపీ" యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, పార్టీకి సంబంధించి ప్రతి అప్డేట్స్ క్యాడర్ ఇందులో తెలుసుకో వచ్చు అని అన్నారు. ఈ యాప్ ప్రతి క్యాడర్ ప్రతి ఒక్కరు ఇన్స్టాల్ చేసుకొనేలా బూత్ కన్వీనర్ బాధ్యత తీసుకోవాలని, పార్టీ కొరకు క్యాడర్ చేసే ప్రతి పని, సోషల్ మీడియా ద్వారా గ్రౌండ్ లెవెల్లో మీ యాక్టివిటీస్ అన్ని ఈ యాప్ ద్వారా అధిష్టానానికి తెలియజేయ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధనాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు
- ప్రమాద స్థలంలో మృతి చెందిన ఉపాధ్యాయుడు
- మరొకరికి తీవ్ర గాయాలు



**పరిగి మేజర్ న్యూస్:** వరుస రోడ్డు ప్రమాదాలు శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలంలో ఆందోళన కలిగిస్తున్నాయి. అతివేగం, అజాగ్రత్త, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీటు బెల్టు/హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు అధికమవుతున్నాయి. ముఖ్యంగా కోడికొండ చెక్ పోస్ట్–సిరా544ఈ జాతీయ రహదారిలో ఘోర ప్రమాదాలు ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మూడు రోజులు శివరాత్రి సెలవులు ముగించుకొని మంగళవారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంలో వెళుతున్న ఉపాధ్యాయులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. పరిగి మండలం ధనాపురం సమీపంలో జాతీ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. కొడికొండ––సిరా మార్గంలో ఉన్న 544ఈ జాతీయ రహదారి పై మంగళవారం ఉదయం 8గంటల 20నిమిషాలకు ఈ ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆదినారాయణ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అదే వాహనంపై వెనుక కూర్చున్న మరో ఉపాధ్యాయుడు తుమ్మలప్ప తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను వెంటనే హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుడు ఆదినారాయణ, గాయపడిన తుమ్మలప్ప ఇద్దరూ మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండలం, మోపురుగుండ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉదయం విధులకు వెళ్లే క్రమంలో ధనాపురం మలుపు వద్ద వేగంగా వచ్చిన మహీంద్రా ఎక్స్ యువి700కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, సహచర ఉపాధ్యాయులు సంఘటన స్థలానికి చేరుకుని ఆవేదన వ్యక్తం చేశారు. మృతిని భార్య లలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కారు డ్రైవర్ ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో గాయపడిన తుమ్మలప్ప మెరుగైన వైద్యం కోసం అనంతపురం పంపించడం జరిగింది అని తెలిపారు.

# విద్యార్థులు నులిపురుగుల నివారణ మందులు తప్పక తీసుకోవాలి..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:–** ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే నులిపురుగుల నివారణ మందులు తప్పక తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి ఆదర్శ పాఠశాల నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు కల పిల్లలు తప్పకుండా మాత్రలు వేసుకోవాలని, బాల బాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర్ణ వ్యవస్థలో చేరిన నులి పురుగులు కారణమవుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రతి సంవత్సరం జాతీయ నులి పురుగుల నివారణ దినాన్ని ఉద్యమ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఒకటి నుంచి 19 వయసు మధ్యకల పిల్లలు 3,66,225 మంది ఉన్నారని, అన్ని శాఖలు సమన్వయంతో నేడు 98.96 శాతం మాత్రలు వేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి సెప్టెంబర్ 24వ తేదీ డి వార్మింగ్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య



ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం, ప్రోగ్రామ్ ఆఫీసర్ సునీల్ కుమార్ తో పాటు పలు అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఎంజేరు సిద్దేశ్వర స్వామి అగ్నిగుండంకు పోటెత్తిన భక్తులు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అగ్నిగుండం మహోత్సవానికి భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరే గౌడు మరియు ఈవో నరసింహారాజు వారితోపాటు మండల కన్వీనర్ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నాగరాజు, మారుతి ప్రసాద్ మరియు పంచాయతీ నాయకులు కుమారస్వామి రామచంద్రప్ప, తిప్పజ్జ వారి స్నేహితులు కొత్త జన సంద్రోహంతో కలిసి అగ్నిగుండం దీపం వెలిగించి అగ్నిగుండం మహోత్సవాన్ని ప్రారంభించారు. రోజంతా భక్తులతో కిటకిటలాడిన హేమావతి హాజరైన భక్తాదులకు అన్నదానోహం నందు భోజనం ఏర్పాట్లు చేయడం ఎక్కడికక్కడ త్రాగునీరు మజ్జిగ భక్తులు సరఫరా చేయడం, అలానే పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘట జరగకుండా పక్కా నిఘాతో బందోబస్తు నిర్వహించడం జరిగింది. చైర్మన్ కరేగౌడ్ మాట్లాడుతూ (హైమావతి) గ్రామంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి (హెంజేరు సిద్ధప్ప) ఆలయ బ్రహ్మోత్సవాలలో 'అగ్నిగుండం' ఒక ప్రధాన ఘట్టం. శివరాత్రి బ్రహ్మోత్స వాల్లో జరిగే ఈ ఉత్సవాలలో, భక్తులు వేడి నిప్పుల కాలువలపై నడుస్తూ స్వామివారికి మొక్కులు చెల్లించుకుం టారు. ఇది ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులలో జరిగే అతిపెద్ద వేడుక. శ్రీ సిద్దేశ్వర స్వామి అగ్నిగుండం ప్రతి సంవత్సరం మాఘబహుళ త్రయోదశి నుండి ఫాల్గుణ శుద్ధ చవితి వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో అగ్నిగుండం కార్యక్రమం జరుగుతుంది. ప్రాముఖ్య త భక్తులు నిప్పులపై ధూపం వేసి నడవడం త ద్వారా కష్టాలను స్వామివారికి నివేదిస్తారని, అగ్ని దేవుని ఆశీస్సులు పొంది, చేసిన పాపాలు తొలగిపోతాయని అలానే పంట పొలాల్లో పండించిన పంటల దిగుమతి విత్తనాలను, కొమ్మ పరులను నిప్పులో వేసి ముక్కు చెల్లించుకుంటారని నమ్ముతారు. అలయ ప్రత్యేకత హేమావతిలోని సిద్దేశ్వరాలయం 9–10 శతాబ్దాల నాటిది, ఇక్కడ శివుడు సిద్ధాసనంలో విగ్రహరూపంలో కొలువై ఉన్నాడు. ప్రాంతీయత ఇది యాదవ, కురుమ కులస్తులకు, చుట్టుపక్కల ప్రజలకు అత్యంత ముఖ్యమైన క్షేత్రం. ఈ అగ్నిగుండం వేడుక చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో వచ్చిన భక్తులు అగ్నిగుండంలో ధూపం వేశారు.





### నులిపురుగుల నివారణ ద్వారా

# పిల్లల శారీరక వికాసం

**- జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నులిపురుగులను నివారించడం ద్వారా పిల్లల శారీరక వికాసం, మానసిక వికాసం మెరుగవుతుందని జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన స్థానిక కేజీబీవీ, ఆవులదట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంగన్ వాడీ కేంద్రాల్లో మంగళవారం జరిగిన అల్బెండజోల్ మాత్రల పంపిణీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన బాల్యం సమకూరడంతో పాటు పిల్లల్లో రక్తహీనత , పోషకాహార లోపం, అలసట, చదువులో ఏకాగ్రత లోపం వంటి సమస్యలకు దారితీస్తుందన్నారు. కావున 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పని సరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గోళ్లు శుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రమైన నీరు తాగాలని, ఆరుబయట మలవిసర్జన చేయరాదనే అంశాలపై పిల్లలకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ వైద్యాధికారి అజర్ ఖాన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్, సూపర్వైజర్ సుజాత, హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, రవిరాజు, సూర్యనారాయణ, కేజీబీవీ ప్రత్యేకాధికారి వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు నాగమణి, విజయలక్ష్మి, మారుతేశ్వరి, పార్వతితో పాటు ఆవులదట్ల ప్రధానోపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### పబ్లిక్ పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్



**శింగనమల,మేజర్ న్యూస్ :**శింగనమల మండల కేంద్రంలోని కేజీబీవీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.కేజీబీవీ పాఠశాల పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు.విద్యార్థులను అడిగి ఎమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు.సిబ్బంది విద్యార్థులతో ఎలా మసులుకుంటున్నారో ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది.సిబ్బంది అంతా తమను బాగా చూసుకుంటారని కలెక్టర్ కు విద్యార్థులు తెలియజేయడం జరిగింది. టెన్త్,ఇంటర్ విద్యార్థులను ప్రత్యేకంగా చూసుకోవాలని ఈ ఏడాది పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించలే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ తెలియజేయడం జరిగింది అనంతరం టెన్త్ ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులతో ఆయన మాట్లాడి ఆల్ ది బెస్ట్ తెలియజేయడడం జరిగింది.అనంతరం పాఠశాలలోని వంటగదిని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి, ఎంఈఓ నరసింహ రాజు, శివప్రసాద్, ఎంపీడీఓ భాస్కర్ ,కెజిబివి ఎస్ఓ గీతారాణి,మరియు సిబ్బం ది,విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# క్షయవ్యాధిగ్రస్తులకుల పోషకాహార కిట్ల పంపిణీ..



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** దేశవ్యాప్తంగా అమలు అవుతున్న టి.బి. ముక్త్ భారత్ అభియాన్ -- పోషణ యోజన పథకం కింద పుట్టపర్తి నియోజకవర్గం లో పలువురుకు ఏజీ అండ్ పి ప్రథం కంపెనీ సహకారంతో క్షయవ్యాధి గ్రస్తులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ మాట్లాడు తూ ఇందులో శనగలు, కంది బేడలు, పెసర బేడలు, చెనిగి విత్తనాలు వంటి పోషకాహార పదార్థాలతో కూడిన ప్రత్యేక పోషణ కిట్లను అందజేసారు . పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 116మంది టి.బి. రోగులకు మంగళవారం ఈ పోషకాహార కిట్లు పంపిణీ చేశారు.

క్షయవ్యాధి నిర్మూలనలో పోషకాహారం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కేవలం వైద్య చికిత్సతోనే కాకుండా రోగులు త్వరగా కోలుకునేందుకు అవసరమైన పోషక మద్దతును కూడా అందిస్తోందని చెప్పారు. ప్రజలు భయపడకుండా టి.బి. పరీక్షలు చేయించుకుని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా క్షయవ్యాధి నిర్మూలన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత చర్యలు చేపడుతుండగా, పోషణ మద్దతు, స్క్రీనింగ్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు వంటి చర్యలు అమలు అవుతున్నాయి. టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద రోగులకు ఉచిత చికిత్సతో పాటు పోషణ భత్యం వంటి మద్దతు కూడా అందించబడుతోంది. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. క్షయవ్యాధి నిర్మూలనలో ప్రభుత్వం, ప్రజలు కలిసి ముందుకు సాగితేనే సంపూర్ణ విజయం సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ ,ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్షులు లింగా రామ మోహన్ సిహెచ్ఓ సత్య వతీ మురళి,టీబి యూనిట్ సూపర్వైజర్ అబీద్ భాష,టి బి హెచ్ వి అధికారి రాజేశ్వరి మండలం తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు ఎల్లమ్మ, పాల్గొన్నారు .

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

**- మడకశిర బైపాస్ కెనాల్, రింగురోడ్డు, రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు తదితర అంశాలపై వినతులు.**
**- 20 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టండి**
**- సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విజ్ఞప్తి.**

మడకశిర, మేజర్ న్యూస్:మడకశిర నియోజకవర్గం అభివృద్ధి, సమస్యలపై మంగళవారం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసం వద్ద చంద్రబాబు నాయుడుని సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ లో ఉన్న పనులను అదేవిధంగా భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులు తదితర అంశాలన్నింటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చర్చించారు. ప్రధానంగా మడకశిర బైపాస్ కెనాల్ అదేవిధంగా రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్ల ఏర్పాటుకు సహాయ సహకారాలను అందించాలని సీఎం చంద్రబాబు నాయ్డుడుని ఎమ్మెస్ రాజు విజ్ఞప్తి చేశారు. . నియోజకవర్గంలో వేసవిలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారానికై చర్యలు చేపట్టామని అదేవిధంగా ఎస్సీ, బీసీ కాలనీలపై ఉన్న హైటెన్షన్ వైర్ల తొలగింపు,నియోజకవర్గవ్యాప్తంగా అవసరం ఉన్న 20 సబ్ స్టేషన్ల ఏర్పాటు,.వాటి ఆవశ్యకత ను సీఎం చంద్రబాబు నాయ్డుడుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వివరించారు. నియోజకవర్గంలో రోడ్లు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు,పుట్టపర్తి మరియు హిరియూరు జాతీయ రహదారి నిర్మాణం అదేవిధంగా మడకశిరకు



రింగురోడ్డు నిర్మాణం ఏర్పాటు, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన నివేదిక మరియు వినతిపత్రాలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వివరించారు. అనంతరం నియోజకవర్గ సమస్యలు విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అందుకు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సానుకూల స్పందనపై ఎం.ఎస్.రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# వైకాపా హయాంలో పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలపై విచారణ చేయాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :ఎన్నికలు ముందు వైకాపా ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలపై .. విచారణ జరిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో అలెగ్జాండర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల్లో అసలు స్థలాన్ని చూపించకుండానే పట్టాలు ఇచ్చారని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చామని ప్రకటించుకున్నప్పటికీ, అనేక ప్రాంతాల్లో లబ్ధిదారులకు చట్టబద్ధమైన భూమి కేటాయింపు జరగలేదని తెలిపారు.పేదలకు ఇళ్లు కట్టుకునే స్థలం ఎక్కడ ఉందో స్పష్టత లేకుండా పట్టాలు ఇచ్చారని, ఇప్పటికీ పలువురు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అనంతపురం జిల్లాలో కల్యాణదుర్గం పట్టణంలో కమ్యూనిస్టు పార్టీలు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ యొక్క విధులను మానేసి ప్రభుత్వంపై నిరసనలో పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శవయాత్ర చేసి ఊరేగించారని, 30 యాక్ట్ అమలు ఉండగా ఊరేగింపులు చేశారు, ఈ దృశ్యాన్ని పోలీసులు చూస్తూ ఉన్నారు కానీ వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి, ఆశ,మున్సిపల్ ఉద్యోగుల ను శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, పామిశెట్టి నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, ఆనంద్, పవన్ దర్శన్, నాగరాజు, గణేష్, రాజేంద్ర, సురేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:- మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుండి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఈ రోజు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి ఆగస్టు నెలలలో ఈ కార్యక్రమం జరుగుతుందని 1-19 సంవత్సరాల పిల్లలందరూ తప్పకుండా మాత్రలు వేసుకోవాలని తెలిపారు. మంగళవారం మాత్రలు వేసుకోకుండా మిగిలిపోయిన వారికి మోపప్ రౌండ్ కింద ఈనెల 24 న వేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత శుభ్రంగా సబ్బుతో చేతులు శుభ్రపరచుకోవాలని ప్రతిరోజు స్నానం చేయాలని ఉతికిన బట్టలు వేసుకోవాలని అలాగే వారానికి ఒకసారి గోళ్లు కత్తిరించుకోవాలని, వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి వంటశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబులపతి, ఎంఈఓ 2 కృష్ణ నాయక్, ఎస్ ఓ ఖురేషా , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్ పీహెచ్ఎన్ ఆదిభయమ్మ సూపర్వైజర్ రామ లక్ష్మమ్మ, ఫార్మసిస్ట్ మహేష్, ఏఎన్ఎం శశికళ, హెల్త్ అసిస్టెంట్లు జాన్సన్ ఆనంద్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్ ఆశా కార్యకర్తలు రామలక్ష్మి ప్రేమక్క పాల్గొన్నారు.

# మోద గ్రామంలో 30వీధిలైట్లు ఏర్పాటు

**- పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర**



**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని మోద గ్రామంలో నూతన వీధిలైట్లను మంగళవారం ఏర్పాటు చేశారు. కొన్నిరోజులుగా వీధిలైట్లు వెలగక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని సదరు సమస్య పరిష్కారం కోసం మోద పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర ఆధ్వర్యంలో 30 వీధిలైట్లును ఏర్పాటు చేశారు. వీధిలైట్ల ఏర్పాటుచేసిన టిడిపి నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా గోరవనహల్లి గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల ప్రక్కన చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తుందని నాగేంద్ర దృష్టికి తీసుకెళ్లరు . వెంటనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మరుక్షణం జెసిబితో ఆ ప్రాంతాన్ని మొత్తం చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేపించారు. ఈ కార్యక్రమంలో రాజు నరసింహమూర్తి పరిటాల శివ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులకు మరియు ప్రభుత్వ, పయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యారులకు ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్తరులను పంపిణి చేయడం జరిగింది. 6 రకాలుగా చేతులు శుభ్ర పరుచుకోవడం వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత , పోషకాహార ప్రాధాన్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పాఠశాలలకు హాజరు కాని విద్యార్థులు ఈనెల 24న మాప్ అప్ డే రోజు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. శింగనమల కెజిబివి పాఠశాల నందు డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్య అదనపు సంచాలకులు మాతా శిశు సంరక్షణ విభాగం డాక్టర్ అనిల్ కుమార్,రాష్ట్ర అధికారి డా.నాగేంద్ర, జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం డీపీఎమ్ ఓ డాక్టర్ శ్రీనివాస రెడ్డి పాల్గొని విద్యార్థినులకు శారీరకంగా కలిగే వివిధ మార్పులు అందుకు తీసుకోవలసిన జగ్రత్తలు, రక్తహీనత బారిన పడకుండా ఇచ్చే ఐరన్ సప్లిమెంటేషన్ గూర్చి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్,ఎంఈఓ నరసింహరాజు,ఎస్ఓ గీతారాణి,సీహెచ్ ఓ గంగాధర్,ఎంపీహెచ్ ఈఓ చంద్రశేఖరరెడ్డి, హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, హెల్త్ అసిస్టెంటు రమణయ్య, ఎఎన్ ఎం తస్నిం మరియు ఆశాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తచెరువు పోలీస్ స్టేషన్ తనిఖీ

**నేరాలకు అడ్డుకట్ట వేయాలని డీఎస్పీ ఆదేశం**



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం కొత్తచెరువు అఫ్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. స్టేషన్లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి వంటి అంశాలపై కేసు ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలోని నేర పరిస్థితులపై సీఐ మారుతి శంకర్తో సమీక్ష నిర్వహించి, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి తరచూ సమీక్ష చేయాలని సూచించారు. అనంతరం పుట్టపర్తి సర్కిల్ పరిధిలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని, అవసరమైతే డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పేకాట, గంజాయి, మహిళలపై నేరాలు కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలకు వెళ్లి ప్రజల్లో నేరాలపై అవగాహన కల్పించాలని, రౌడీ షీటర్లపై కఠిన నిఘా ఉంచాలని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని హితవు పలికారు.ఈ సమావేశంలో సీఐ మారుతి శంకర్, ఎస్ఐలు శ్రీనివాసులు, నారాయణరెడ్డి, ఏఎస్ఐ ప్రసాద్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బైండోవర్ ఉల్లంఘనపై కఠిన చర్యలు

**-- 15 రోజులు జుడీషియల్ రిమాండ్**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నేరాలకు పాల్పడే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బైండోవర్ కాలంలో మళ్లీ నేరాలకు పాల్పడితే ఒప్పుకున్న మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని, చెల్లించలేని పక్షంలో రిమాండ్కు పంపిస్తామని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో లేపాక్షి మండలానికి చెందిన ఒక వ్యక్తి గతంలో గొడవలు, అల్లర్లు మరియు మహిళపై వేధింపుల కేసుల్లో బైండోవర్ చేయబడి ఉన్నప్పటికీ, బైండోవర్ కాలంలోనే మళ్లీ నేరానికి పాల్పడ్డాడు. తహసీల్దార్ ఉత్తర్వుల మేరకు కోర్టులో చలాన్ చెల్లించాల్సి ఉండగా, అతను చెల్లించకపోవడంతో బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్లు 141, 142 కింద మార్చి 3, 2026 వరకు 15 రోజుల జుడీషియల్ రిమాండ్కు పంపినట్లు అధికారులు తెలిపారు.బైండోవర్ అయి కూడా నేరాలకు పాల్పడే వారికి ఇది హెచ్చరికగా పరిగణించాలని, ఇకపై నిబంధనలు ఉల్లంఘిస్తే గరిష్ట చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ పేర్కొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- మడకశిర బైపాస్ కెనాల్, రింగురోడ్డు, రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు తదితర అంశాలపై వినతులు.
- 20 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టండి
- సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విజ్ఞప్తి.



మడకశిర, మేజర్ న్యూస్:మడకశిర నియోజకవర్గం అభివృద్ధి, సమస్యలపై మంగళవారం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసం వద్ద చంద్రబాబు నాయుడుని సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ లో ఉన్న పనులను అదేవిధంగా భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులు తదితర అంశాలన్నింటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చర్చించారు. ప్రధానంగా మడకశిర బైపాస్ కెనాల్ అదేవిధంగా రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్ల ఏర్పాటుకు సహాయ సహకారాలను అందించాలని సీఎం చంద్రబాబు నాయ్నుడుని ఎమ్మెస్ రాజు విజ్ఞప్తి చేశారు. . నియోజకవర్గంలో వేసవిలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారానికై చర్యలు చేపట్టామని అదేవిధంగా ఎస్సీ, బీసీ కాలనీలపై ఉన్న హైటెన్షన్ వైర్ల తొలగింపు,నియోజకవర్గవ్యాప్తంగా అవసరం ఉన్న 20 సబ్ స్టేషన్ల ఏర్పాటు,.వాటి ఆవశ్యకత ను సీఎం చంద్రబాబు నాయ్నుడుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వివరించారు. నియోజకవర్గంలో రోడ్లు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు,పుట్టపర్తి మరియు హిరియూరు జాతీయ రహదారి నిర్మాణం అదేవిధంగా మడకశిరకు రింగురోడ్డు నిర్మాణం ఏర్పాటు, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన నివేదిక మరియు వినతిపత్రాలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వివరించారు. అనంతరం నియోజకవర్గ సమస్యలు విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అందుకు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సానుకూల స్పందనపై ఎం.ఎస్.రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారు లకు మరియు ప్రభుత్వ, పయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యారులకు ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్తరులను పంపిణి చేయడం జరిగింది. 6 రకాలుగా చేతులు శుభ్ర పరుచుకోవడం వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత , పోషకాహర ప్రాధాన్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పాఠశాలలకు హాజరు కాని విద్యార్థులు ఈనెల 24న మాప్ అప్ డే రోజు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. శింగనమల కెజిబివి పాఠశాల నందు డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్య అదనపు సంచాలకులు మాతా శిశు సంరక్షణ విభాగం డాక్టర్ అనిల్ కుమార్,రాష్ట్ర అధికారి డా.నాగేంద్ర, జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం డీపీఎమ్ ఓ డాక్టర్ శ్రీనివాస రెడ్డి పాల్గొని విద్యార్థినులకు శారీరకంగా కలిగే వివిధ మార్పులు అందుకు తీసుకోవలసిన జగ్రత్తలు, రక్తహీనత బారిన పడకుండా ఇచ్చే ఐరన్ సప్లిమెంటేషన్ గూర్చి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్,ఎంఈఓ నరసింహరాజు,ఎస్ఓ గీతారాణి,సీహెచ్ ఓ గంగాధర్,ఎంపీహెచ్ ఈఓ చంద్రశేఖరరెడ్డి, హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, హెల్త్ అసిస్టెంటు రమణయ్య, ఎఎన్ ఎం తస్నిం మరియు ఆశాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా హయాంలో పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలపై విచారణ చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :ఎన్నికలు ముందు వైకాపా ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలపై .. విచారణ జరిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో అలెగ్జాండర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల్లో అసలు స్థలాన్ని చూపించకుండానే పట్టాలు ఇచ్చారని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చామని ప్రకటించుకున్నప్పటికీ, అనేక ప్రాంతాల్లో లబ్ధిదారులకు చట్టబద్ధమైన భూమి కేటాయింపు జరగలేదని తెలిపారు.పేదలకు ఇళ్లు కట్టుకునే స్థలం ఎక్కడ ఉందో స్పష్టత లేకుండా పట్టాలు ఇచ్చారని, ఇప్పటికీ పలువురు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అనంతపురం జిల్లాలో కల్యాణదుర్గం పట్టణంలో కమ్యూనిస్టు పార్టీలు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ యొక్క విధులను మానేసి ప్రభుత్వంపై నిరసనలో పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శవయాత్ర చేసి ఊరేగించారని, 30 యాక్ట్ అమలు ఉండగా ఊరేగింపులు చేశారు, ఈ దృశ్యాన్ని పోలీసులు చూస్తూ ఉన్నారు కానీ వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి, ఆశ,మున్సిపల్ ఉద్యోగుల ను శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, పామిశెట్టి నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, ఆనంద్, పవన్ దర్శన్, నాగరాజు, గణేష్, రాజేంద్ర, సురేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తచెరువు పోలీస్ స్టేషన్ తనిఖీ

నేరాలకు అడ్డుకట్ట వేయాలని డీఎస్పీ ఆదేశం



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం కొత్తచెరువు ఆఫ్ గ్రేడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి వంటి అంశాలపై కేసు ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలోని నేర పరిస్థితులపై సీఐ మారుతి శంకర్‌తో సమీక్ష నిర్వహించి, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి తరచూ సమీక్ష చేయాలని సూచించారు. అనంతరం పుట్టపర్తి సర్కిల్ పరిధిలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని, అవసరమైతే డ్రోన్‌లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పేకాట, గంజాయి, మహిళలపై నేరాలు కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలకు వెళ్లి ప్రజల్లో నేరాలపై అవగాహన కల్పించాలని, రౌడీ షీటర్లపై కఠిన నిఘా ఉంచాలని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని హితవు పలికారు.ఈ సమావేశంలో సీఐ మారుతి శంకర్, ఎస్ఐలు శ్రీనివాసులు, నారాయణరెడ్డి, ఏఎస్ఐ ప్రసాద్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:- మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుండి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఈ రోజు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి ఆగస్టు నెలలలో ఈ కార్యక్రమం జరుగుతుందని 1-19 సంవత్సరాల పిల్లలందరూ తప్పకుండా మాత్రలు వేసుకోవాలని తెలిపారు. మంగళవారం మాత్రలు వేసుకోకుండా మిగిలిపోయిన వారికి మోపప్ రౌండ్ కింద ఈనెల 24 న వేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత శుభ్రంగా సబ్బుతో చేతులు శుభ్రపరచుకోవాలని ప్రతిరోజు స్నానం చేయాలని ఉతికిన బట్టలు వేసుకోవాలని అలాగే వారానికి ఒకసారి గోళ్లు కత్తిరించుకోవాలని, వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి వంటశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబులపతి, ఎంఈఓ 2 కృష్ణ నాయక్, ఎస్ ఓ ఖురేషా , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్ పీహెచ్ఎన్ ఆదిభయమ్మ సూపర్వైజర్ రామ లక్ష్మమ్మ, ఫార్మసిస్ట్ మహేష్, ఏఎన్ఎం శశికళ, హెల్త్ అసిస్టెంట్లు జాన్సన్ ఆనంద్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్ ఆశా కార్యకర్తలు రామలక్ష్మి ప్రేమక్క పాల్గొన్నారు.

# మోద గ్రామంలో 30వీధిలైట్లు ఏర్పాటు

- పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర



**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని మోద గ్రామంలో నూతన వీధిలైట్లను మంగళవారం ఏర్పాటు చేశారు. కొన్నిరోజులుగా వీధిలైట్లు వెలగక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని సదరు సమస్య పరిష్కారం కోసం మోద పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర ఆధ్వర్యంలో 30 వీధిలైట్లును ఏర్పాటు చేశారు. వీధిలైట్ల ఏర్పాటుచేసిన టిడిపి నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా గోరవనహల్లి గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల ప్రక్కన చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తుందని నాగేంద్ర దృష్టికి తీసుకెళ్లరు . వెంటనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మరుక్షణం జెసిబితో ఆ ప్రాంతాన్ని మొత్తం చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేపించారు. ఈ కార్యక్రమంలో రాజు నరసింహమూర్తి పరిటాల శివ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘనపై కఠిన చర్యలు

-- 15 రోజులు జుడీషియల్ రిమాండ్



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నేరాలకు పాల్పడే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బైండోవర్ కాలంలో మళ్లీ నేరాలకు పాల్పడితే ఒప్పుకున్న మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని, చెల్లించలేని పక్షంలో రిమాండ్‌కు పంపిస్తామని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో లేపాక్షి మండలానికి చెందిన ఒక వ్యక్తి గతంలో గొడవలు, అల్లర్లు మరియు మహిళపై వేధింపుల కేసుల్లో బైండోవర్ చేయబడి ఉన్నప్పటికీ, బైండోవర్ కాలంలోనే మళ్లీ నేరానికి పాల్పడ్డాడు. తహసీల్దార్ ఉత్తర్వుల మేరకు కోర్టులో చలాన్ చెల్లించాల్సి ఉండగా, అతను చెల్లించకపోవడంతో బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్లు 141, 142 కింద మార్చి 3, 2026 వరకు 15 రోజుల జుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు.బైండోవర్ అయి కూడా నేరాలకు పాల్పడే వారికి ఇది హెచ్చరికగా పరిగణించాలని, ఇకపై నిబంధనలు ఉల్లంఘిస్తే గరిష్ట చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ పేర్కొన్నారు.

## ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నందు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు మల్లికార్జున, ఎంఈఓ లు, హరికృష్ణ గోవిందరాజులు, హెచ్ఎం వెంకటప్రసాద్ పాల్గొని 1-19 ఏళ్లలోపు ఉన్న అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కాలేజీ, కేజీబీవీ పాఠశాల నందు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరిగింది. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ నులి పురుగుల వల్ల ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, రక్తహీనత, ఎదుగుదల లోపం వంటి సమస్యలు వస్తాయి. ఆల్బెండజోల్ 400ఎంజీ మాత్రలతో నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. అనంతరం భోజనం తర్వాత విద్యార్థిని, విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు ఇవ్వడం జరిగింది. అనంతరం నులి పురుగుల నిర్మూలనపై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె వెంకటరమణ, సిహెచ్ఓ పద్మావతి, సరోజ, ఏఎన్ఎం రాధమ్మ, హెల్త్ అసిస్టెంట్ గోవిందరాజులు, ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## యన్నప్ప తాతని దర్శించుకున్న ఎంపీపీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామంలో వెలిసిన యన్నప్పతాతను మంగళవారం బొమ్మనహాల్ ఎంపీపీ ముల్లంగి, నాగవేణి, ముల్లంగి, నారాయణస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం యన్నప్ప తాత రథోత్సవం సందర్భంగా గ్రామానికి వెళ్లి రథోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ కుటుంబానికి అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం వేడుకల్లో పాల్గొని టిడిపి నాయకులను, కార్యకర్తలను పలకరించారు.

## అందరి తోడ్పాటుతో బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

### అంగన్వాడి కేంద్రం 16లో బాల్య వివాహ ముక్తభారత్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్యవివాహాల నిర్మూలన ఒక సామాజిక బాధ్యత అని, అందరి తోడ్పాటుతో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలిద్దామని ఉరవకొండ ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి, సర్పంచ్ మీనుగ లలిత పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని అంగన్వాడీ కేంద్రం 16 లో బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరమని తెలిపారు. 2030 నాటికి బాల్య వివాహాల రహిత భారత దేశంగా మార్చడమే లక్ష్యంగా బాల్య వివాహాల నియంత్రణకు పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్లలోపు బాలురకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. వీటిని అరికట్టేందుకు విద్య, ఆరోగ్యం, లింగ సమానత్వం పై సమాజాన్ని చైతన్యం పరిచాలని గుర్తు చేశారు. బాల్యవివాహాలు అరికట్టేందుకు అన్ని శాఖల సమన్వయం అవసరమని సూచించారు. 18ఏళ్ల లోపు పెళ్లిళ్లు చేసినా, ప్రోత్సహించినా అలాంటి వారిపై కఠినమైన శిక్షలతో పాటు రూ.1లక్ష జరిమానా తప్పదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ల రబియా, సురేఖ, రాజేశ్వరి, సచివాలయ మహిళ పోలీస్, అంగన్వాడి కార్యకర్త ధనలక్ష్మి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణోత్సవం...!





### - పాల్గొన్న జెసి దంపతులు - వైభవంగా రథోత్సవం...

### - భారీగా తరలివచ్చిన భక్తజనం

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం జరిగింది. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వేదిక పై శివపార్వతులను కొలువు తీర్చి అర్చకులు వేదమంత్రాల తో కళ్యాణోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై వేడుకను తిలకించారు. శివనామస్మరణతో భక్తులు పరవశించిపోయారు.

**కళ్యాణోత్సవంలో పాల్గొన్న జేసీ దంపతులు :** శివపార్వతుల కళ్యాణోత్సవంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, సతీమణి ఉమారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ముందుగా బుగ్గ రామలింగేశ్వరునికి, పార్వతి దేవి అమ్మవార్లకు దేవాలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

**వైభవంగా రథోత్సవం.. :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది దంపతుల రథోత్సవం వైభవంగా సాగింది. రథాన్ని పలు రకాల పుష్పాలతో బహు సుందరీకరణ అలంకరించారు. పట్టణంలోని గాంధీ కట్ట వద్ద నుంచి మెయిన్ బజార్ మీదుగా హనుమాన్ సర్కిల్ వరకు శోభయమానంగా జరిగింది. శివపార్వతులు రథోత్సవం పై భక్తులకు దర్శనమిచ్చారు.ఓం నమఃశివాయ, శంభో శంకరా అంటూ భక్తులు పరమేశ్వరుడిని కీర్తించారు. రథోత్సవం తిలకించేందుకు భక్తులు వేల సంఖ్యల హాజరయ్యారు.

రథోత్సవం ముందు కళాకారుల నృత్యాలు, కోలాటాలు, డప్పువాయిద్యాలు, కళారూపాలు, గొరవయ్యలు, భాజాభజంత్రీలు, వివిధ కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి పర్యవేక్షణలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్ర మోహన్ నాయుడు, ఈవో రామాంజనేయులు, టిడిపి కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## శివరాత్రి రోజున మద్యం మత్తులో వీరంగం!!

### అరవింద్ నగర్లో బైకులు, కారుకు నిప్పు!!

### పోలీసుల అదుపులో రాణి నగర్ చిల్లర గ్యాంగ్??



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : శివరాత్రి పవిత్ర పర్వదినాన మద్యం మత్తులో యువకులు సృష్టించిన వీరంగం నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అనంతపురం నగరంలోని అరవింద్ నగర్లో రాణి నగర్కు చెందిన చిల్లర గ్యాంగ్ బీభత్సం సృష్టించింది. రెండు ద్విచక్ర వాహనాలతో పాటు ఒక కారును తగలబెట్టి ప్రాంతాన్ని భయాందోళనకు గురిచేశారు. ఈ ఘటన రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకోగా, సమాచారం అందిన వెంటనే రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకుని చాకచక్యంగా పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. రాణి నగర్కు చెందిన నిందితులను అదుపులోకి తీసుకుని ప్రస్తుతం లోతైన విచారణ కొనసాగిస్తున్నారు. నిందితులను నేడో రేపో కోర్టులో హాజరుపరిచి కటకటాల వెనక్కి పంపే అవకాశముందని సమాచారం. గత కొన్ని రోజులుగా రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మద్యం మత్తులో యువకులు వైన్ షాపుల వద్ద అమ్మాయిలను వేధించిన ఘటనలో కూడా రెండో పట్టణ సీఐ కఠినంగా వ్యవహరించి నిందితులను జైలుకు పంపించారు. గంజాయి నిర్మూలనలోనూ కీలక పాత్ర పోషిస్తూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అయితే, పోలీసుల కఠిన చర్యలున్నప్పటికీ చిల్లర గ్యాంగ్లు మాత్రం రెచ్చిపోతున్నాయని, కిందిస్థాయి పోలీసులు తగిన స్థాయిలో స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. శివరాత్రి రోజున జరిగిన ఈ ఘటన నగర భద్రతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తుతోంది. చిల్లర గ్యాంగ్లపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని నగరవాసులు కోరుతున్నారు.

# బడి పిల్లలు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరుచుకోవాలి

### జిల్లా కుష్టు వ్యాధి నివారణ అధికారిని డాక్టర్ జయలక్ష్మి, పారా మెడికల్ ఆఫీసర్ నాగన్న

### పిల్లలు ఆరు నెలలకోసారి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : బడి పిల్లలు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలని, పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని జిల్లా కుష్టు వ్యాధి నివారణ అధికారిని డాక్టర్ జయలక్ష్మి, పారా మెడికల్ ఆఫీసర్ నాగన్న, మండల వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. మంగళవారం ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, కెటి రంగ ప్రసాద్ అధ్యక్షతన స్థానిక కాటా వెంకటప్ప జడ్పీ ఉన్నత పాఠశాల, స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రారంభించగా జిల్లా కుష్టి వ్యాధి నివారణ అధికారిని డాక్టర్ జయలక్ష్మి, పారా మెడికల్ ఆఫీసర్ నాగన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు మింగించారు. నులిపురుగులను సమూలంగా నిర్మూలించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. నూలిపురుగుల మూలంగా బడి పిల్లలు అనేక రుగ్మతల బారిన పడతారని, వీటివల్ల వారు శారీరక మానసిక ఎదుగుదల కోల్పోతారని అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. రక్తహీనతకు కారణమయ్యే అన్ని రకాల పరాన్న జీవుల వ్యాప్తి పట్ల విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఆరుబయట మలవిసర్జన చేయరాదని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవడం అలవాటుగా చేసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, సంపత్ కుమార్, పార్మసిస్ట్ రామచంద్రనాయక్, ఎంఎల్హెచ్పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువలు, మెగా డ్రిప్ ఇరిగేషన్ పనులు తక్షణం చేపట్టాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : హంద్రీనీవా పిల్ల కాలువ పనులు తక్షణమే చేపట్టాలని, అలాగే మెగా డ్రిప్ ఇరిగేషన్ పనులు కూడా పూర్తిచేసి ప్రతి ఎకరాకి కూడా సాగునీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి, ఉరవకొండ పార్టీ కార్యదర్శి బి చెన్న రాయుడు, రైతు సంఘం నాయకులు హోతూరు బసవరాజు తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 1995 సంవత్సరంలో హంద్రీనీవా కాలువకు శంకుస్థాపన చేయడం జరిగిందని 31వ సంవత్సరంలో పూర్తి అవుతున్నా ఇప్పటికీ హంద్రీనీవాకు సంబంధించి పిల్లకాలువ పనులు జరగకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పిల్ల కాలువ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీటిని అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని తెలిపారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి 3,850 క్యూసెక్కుల నీటిని తీసుకొస్తున్నప్పటికీ కూడా కళ్ళు ముందే కాలువలో నీరు పాడుతున్నప్పటికీ రైతుల పొలాలకు నీరందకపోవడం బాధాకరమన్నారు. హంద్రీనీవా పిల్ల కాలువ పనులు పూర్తి చేస్తే ఉరవకొండ నియోజకవర్గంతో పాటు అనంతపురం జిల్లాలో ప్రత్యక్షంగా పరోక్షంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అదేవిధంగా ఉరవకొండ ప్రాంతంలో 2014-19 సంవత్సరాల కాలంలో దాదాపు తొమ్మిది వందల కోట్ల రూపాయలతో ప్రారంభించిన సామూహిక బిందు సేద్యం పథకం మధ్యలోనే ఆగిపోయింది గుర్తు చేశారు. ఈ పనులు పూర్తయితే ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప మండలాల్లో దాదాపు 50 వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పూర్తిగా గాలికి వదిలేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలోనైనా పిల్ల కాలువ పనులు మరియు మెగా డ్రిప్ ఇరిగేషన్ పనులు పూర్తిచేసి రైతులకు సాగునీటిని అందించాలన్నారు.

రైతులను చైతన్యవంతులు చేసేందుకు సదస్సులు : హంద్రీనీవా పిల్ల కాలువలు, సామూహిక బిందు సేద్యానికి సంబంధించిన ప్రాజెక్టు పనులు తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిపిఐ మరియు పార్టీ అనుబంధ రైతు సంఘంల ఆధ్వర్యంలో ఉరవకొండ ప్రాంతంలో రైతు సదస్సులను త్వరలోనే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో... నూలి పురుగుల నివారణ కార్యక్రమం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగాలని, పిల్లలు ఏడాదిలో రెండుసార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకుంటే నులిపురుగులు నశించి అనీమియా నుంచి రక్షణ పొందవచ్చని కళాశాల ప్రధానాచార్యులు కె అశ్రఫ్ అలీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె వెంకటేష్ నాయక్, హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్ తెలిపారు. మండలంలోని చిన్న ముష్టూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సుమారు 72 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు వారి చేత మింగించారు. విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ మాత్రలు పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలకు దాహోదం చేస్తాయన్నారు. నులిపురుగుల నివారణకు ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చేతులు తరచూ సబ్బుతో శుభ్రం చేసుకోవాలని గుర్తు చేశారు. చేతులు నీటితో తడిపి సబ్బు వేసి అరచేతులు, వేళ్ళ మధ్య, బొటనవేళ్లు, మణికట్టు వరకు 20 సెకండ్ల పాటు రుద్ది శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్ సుంకమ్మ, మహబూబ్ సుభాన్, చైతన్య రెడ్డి, పి సుబ్బరాయుడు, వి ప్రేమలత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మారెన్న బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలోని బస్టాండ్ దగ్గర వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి ఆలయము నందు మహాశివరాత్రి అమావాస్య పూజలు మారంపల్లి మారెన్న బ్రదర్స్ ఆధ్వర్యంలో వివిధ పూజలు అన్నదానం నిర్వహించారు. ఘనంగా మహాశివరాత్రి అమావాస్య సందర్భంగా శ్రీ చిక్కనేశ్వర దేవాలయం కళ్యాణమండపం లోని అమావాస్య మంగళవారం కావడంతో భక్తులకు మారంపల్లి కి చెందిన మారెన్న, నాగరాజు, తిమ్మప్ప, రామన్న ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి అమావాస్య రోజున మధ్యాహ్నం పూట జరుగును. దాతలు శ్రీ చిక్కనేశ్వర స్వామి వారి పేరు మీదుగా ప్రతి అమావాస్య రోజున ఈ అన్న సంతర్పణ గావిస్తున్నామని అలాగే స్వామి దర్శనానికి భక్తులు చుట్టుపక్కల పల్లె ప్రజలే కాక కర్ణాటక నుండి కూడా ఈ దేవాలయానికి వస్తుంటారని అందరూ దేవుని ప్రసాదం తీసుకుంటారని ఆలయ రక్షకులు వీరేష స్వామి తెలిపారు. భక్తాదులకు స్వయానా మారంపల్లి మారెన్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మరియు నాగరాజు ఆధ్వర్యంలో స్వయంగా అన్నదానం వడ్డించారు.



# ఘనంగా యన్నప్ప తాత రథోత్సవం

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామంలో వెలిసిన యన్నప్ప తాత రథోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. రథోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకాలు చేయించుకొని మొక్కుబడును తీర్చుకున్నారు. మండల వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి రథోత్సవాన్ని తిలకించి మొక్కబడును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# అంబాభవాని దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం.



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్ లో అంబాభవని దేవాలయంలో శివపార్వతుల కళ్యాణాన్ని స్వకుల సాలి సమాజం సభ్యులు మరియు మహిళా మండలి సభ్యులు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు నడుమ శివపార్వతుల కళ్యాణాన్ని చూడడానికి పెద్ద ఎత్తున భక్తదులు హాజరయ్యారు. కల్యాణం అనంతరం స్వామివారి అన్న ప్రసాదాన్ని భక్తాదులకు వడ్డించారు. సాయంత్రం అంబా భవాని దేవాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించారు.

# నులిపురుగు నివారణ మందులు పంపిణీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల కేంద్రంలో డా చల్లా శ్రీలక్ష్మి వైద్యాధికారి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రతిభ స్కూల్ నందు టీ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. డా చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎన్డిడి గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్ ఈశ్వరయ్య హ్యాండ్ వాష్ మలవిసర్జన తరువాత భోజనానికి ముందు భోజనం తరువాత అలాగే విద్యార్థిని విద్యార్థులు మట్టిలో క్రీడలు ఆడేటప్పుడు మట్టిలో చేతులు పెట్టినప్పుడు చేతులు ఆరు పద్ధతులలో ఎలా కడుక్కోవాలో చేసి చూపించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వారానికి ఒకసారి గోర్లు కత్తిరించుకోవాలని తెలియజేశారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత గురించి పాట రూపంలో వినిపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బొమ్మనహాల్ పరిధిలో 8639 మంది 1-16 పిల్లలు ఉండగా మంగళవారం 8594మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వైద్య సిబ్బంది వేశారు. మిగిలిన గైర్హాజరైన పిల్లలకు 24వ తేదీన మాప్ అప్ రౌండ్ లో వేసి నూరు శాతం వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మలేరియా కార్యకర్త భీమా ఎఎన్ఎం భాగ్య శ్రీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసిన టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి




కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండలం యర్రగుంట గ్రామం సచివాలయం నందు కణేకల్ తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షులు వన్నారెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన డ్వాక్రా మహిళ సంఘాల సభ్యులకు, ప్రభుత్వం సబ్సిడీ పోను 6800 రూపాయలకు కుట్టుమిషన్ లు మంగళవారం పంపిణీ చేశారు. యర్రగుంట గ్రామంలో 105మంది మహిళలకు కుట్టు మిషన్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి పై ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది, ప్రతి ఒక్కరు మహిళలు తమ స్వంత వ్యాపారాలతో ఎదగాలని సంఘ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసి చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి, వివో లీడర్లు సులోచన, సౌమ్య, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# హెన్నూరు దర్గాలో భక్తుల అమావాస్య సందడి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండలం దర్గా హోన్నూర్ గ్రామంలో వెలిసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం దర్గాలో అమావాస్య సందర్భంగా మంగళవారం భక్తులు సందడి ఏర్పడింది. జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి మొక్కుబడులను తీర్చుకున్నారు. ప్రతి నెల అమావాస్య రోజు భక్తులు దర్గాకు వచ్చి సమాధి వద్ద పూలమాలవేసి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. రాత్రికి అక్కడే నిద్రపోయి వారి కోరికలు తీర్చుకుంటున్నారు.

# శివరాత్రి విశిష్టత.. త్రైత సిద్ధాంత భగవద్గీత పై ప్రచారం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మహా శివరాత్రి పండుగ నేపథ్యం ను పురస్కరించుకుని త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక అనంతపురం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం భాగ్యనగర్ లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం, శివరాత్రి పండుగ పై ప్రచారం చేశారు. కార్యక్రమం లో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- అనంతపురం కమిటీ అధ్యక్షుడు సభ్యులు మల్లికార్జున, సుధాకర్, నాగిరెడ్డి, యువ శేఖర్, ఇందిర, నీలా వతి, లక్ష్మి దేవి, లలితమ్మ, రాజేశ్, నాగ మణి, నాగేశ్వరి, నరేష్ లు పాల్గొన్నారు.



## మెడికల్ & హెల్త్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఓ హెల్త్ మినిస్టీరియల్ సర్వీస్ అసోసియేషన్, శ్రీ సత్యసాయిజిల్లా క్యాలెండర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.ఫైరోజ బేగం మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.ఎస్.ఫైరోజ బేగం మాట్లాడుతూ ఎన్నికైన సంఘం అధ్యక్ష కార్యదర్శులకు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల కు, ఎల్ డి కంప్యూటర్ లకు మీ పరిధిలో పీహెచ్సీ లకు విడుదలైన బడ్జెట్ ను సకాలం లో బిల్లులు ట్రెజరీకి సమర్పించి ప్రతిరూపాయి సంక్షేమం కోసం పేదరోగుల సేవకు ఉపయోగపడేందుకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని సమయపాలన పాటిస్తూ ఆన్లైన్ పనులు , జీతభత్యముల బిల్లులు పెండింగ్ లేకుండా చెల్లించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏపీఎం , హెచ్ఎంఎస్ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీ. కె.బాబా ఫక్రుద్దీన్ జిల్లా కార్యదర్శిజయచంద్ర, ట్రెజరర్ శ్రీ.జావేద్ ఉపాధ్యక్షులు నాగసురేష్ ,గాయత్రి.విజయ్ కుమార్, రహంతుల్లా ఆఫీస్ సూపరింటెండెంట్ ఫైరోజ్ పాల్గొన్నారు.

## ఒక్క ఆల్బెండజోల్ మాత్ర, లక్షలాది పిల్లలకు ఆరోగ్య భద్రత

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని నార్త్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెవిన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు మాట్లాడుతూ పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకోవాలని . ప్రతిరోజు స్నానం చేయాలని ఉతికిన బట్టలు వేసుకోవాలని అలాగే వారానికి ఒకసారి గోళ్లు కత్తిరించుకోవాలని పేర్కొన్నారు. అలాగే ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల్లో నులిపురుగులు, పరిశుభ్రత లోపం, తాగునీటి సమస్యలు, మట్టి దారం సంక్రమణ ఎక్కువగా ఉండటం వల్ల ఈ సమస్య తీరమవుతుంది.జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఒకేరోజు లక్షలాదిమంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేయడం ఈ కార్యక్రమం ప్రత్యేకత ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది సభనుతో ఈ కార్యక్రమం విజయవంతం చేస్తారు. కనిపిస్తూ మాత్రమే ఆరోగ్యంవంతమైన బాల్యం అనే సందేశాన్ని



ప్రభుత్వం బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తుంది. నులిపురుగుల నివారణ కేవలం ఒక ఆరోగ్య కార్యకర్తలు మాత్రమే కాదు ఇది రక్తహీనత నిర్మూలన పోషకాహార పెరుగుదలకు విద్యా ప్రమాణాలకు కీలక అడుగు, దేశభక్తి, జాతీయ నులిపురుగుల దినోత్సవం ఒక జాతీయ ఉద్యమం లాగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, మెడికల్ ఆఫీసర్లు అమృత వర్షిని, కార్తీక్, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రీ బాయ్, సూపర్వైజర్ కళావతి, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు రాయల్ వెంకటేష్,శివన్న, హెల్త్ అసిస్టెంట్ గంగరాజు జాన్సన్, అనిత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలు చదువు పట్ల ఏకాగ్రత పెరగాలంటే ఆరోగ్యంగా ఉండాలి

### –ఎంపీపీ మారతమ్మ ఆంజనేయులు

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:- మండల పరిధిలోని దురద కుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షురాలు మారుతమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ నులి పురుగుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మారుతమ్మ ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లలు చదువు పట్ల ఏకాగ్రత పెరగాలంటే ఆరోగ్యంగా ఉండాలి,క్రీడల ద్వారా వ వ్యాయమాలు ద్వారా శారీరిక, మానసిక, దృఢత్వాన్ని పెంపొందించుకోవాలంటే ఆరోగ్యంగా ఉండాలి. అప్పుడే చదువుల పట్ల ఏకాగ్రత పెరిగి క్రమశిక్షణతో మనం అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు. ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు ఆనాడే చెప్పడం జరిగింది. అని గుర్తు చేస్తూ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు,ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### ఆర్డీటీ ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ సాధనకు..

## మళ్లీ పోరాటం ఉధృతం

### – జిల్లా కేంద్రంలో ప్రధాన పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ముట్టడికి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో యత్నం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పేదలకు సేవలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ సాధనకు... అనంతలో మళ్లీ పోరాటం.. ప్రారంభమైంది. అఖిలపక్ష కమిటీ కమిటీ కన్వీనర్ సాకే హరి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డు తగలడాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం 11గంటలకు రాజకీయ వామపక్ష పార్టీలు కుల ప్రజా సంఘాలు ఆర్డీటీ అభిమానులు క్లాక్ టవర్ నుంచి బయలుదేరి పోస్టల్,బిఎస్ఎన్ఎల్ కార్యాలయాలకు చేరుకొని ముట్టడికి ప్రయత్నం చేస్తుంటే పోలీసులు అడ్డుకొని గేటు ముందే ఆపేశారు. ఆందోళనకారులు అక్కడే రోడ్డుమీద కూర్చొని సేవ్ ఆర్ డి టి సేవ్ అనంత, కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ వెంటనే చేయాలని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ..ఆర్డీటీ 60 ఏళ్లుగా ఉమ్మడి జిల్లాలో పేద ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి,క్రీడ,వ్యవసాయ రంగాల్లో అనేక సేవలందించి అభివృద్ధిపరిచిందన్నారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విదేశాల్లో దాతల సహాయార్థం నిధులు తెచ్చి పేదలకు సేవలు చేస్తే పాలకులకు కంటగింపుగా మారడం బాధాకరమన్నారు.దేశ ప్రజలను తాకట్టు పెట్టి లక్షల కోట్లు అప్పులు తెచ్చి నిలువునా దోపిడీ చేస్తారు ప్రజల కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థలను తరిమికొట్టాలనుకోవడం సిగ్గుచేటన్నారు.ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ చేస్తామని మాట ఇచ్చినా ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ ఎక్కడ అని ప్రశ్నించారు. అలాగే జిల్లాలోని మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యేలు ఆర్డీటీపై కపట ప్రేమను




ప్రదర్శించడం సరికాదన్నారు.లక్షలాదిమందికి జీవనాధారమైన ఆర్డీటీ అంశంపై పార్లమెంటు అసెంబ్లీ సమావేశాల్లో ఒక్కరు మాట్లాడకపోవడంతో నిజ స్వరూపం బయటపడిందన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల మాయమాటలు నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని ఆర్డీటీ పట్ల చిత్తశుద్ధి కనబరచకపోతే తీవ్రంగా నష్టపోతారన్నారు.ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా సేవలందించిన ఆర్డీటీని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని సమస్తను కాపాడుకోవడానికి ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమౌతరని అఖిలపక్ష కమిటీ ప్రక్కించిన కార్యాచరణ ఉద్యమాలకు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ నగర్ కార్యదర్శి నగర సహాయ కార్యదర్శి రమణయ్య,కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు ఎంఎండి ఇమామ్,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ వేమన,ఐ ఎఫ్టి యూ సురేష్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు,ఐఎమ్ఎమ్ భాష, మాల మహానాడు సుగామంచి శ్రీనివాసులు,బేడ బుడగ జంగం శిరీషాల అంజి, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి హరినాథ్ రెడ్డి,వసంత కుమార్,రాజేష్,పూసల సంఘం హనుమంతు,ఆశ్రయ సంస్థ కృష్ణారెడ్డి,రాయలసీమ విద్యావంతులు వేదిక వెంకటేశు,నవ యువ సమైక్య విశ్వనాథ్,ఏరుకుల ప్రజా సంక్షేమ సమితి ముసలయ్య,ముత్యాలమ్మ, శాంతమ్మ జేఏసీ నారాయణస్వామి,ఓబులేసు, సూర్యనారాయణ, ఆది,రామాంజనేయులు,నాగముని, హనుమంతు,మారెన్న తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ లైట్



బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో పట్టపగలే విద్యుత్ స్తంభం వెలుగుతున్న విద్యుత్ బల్బు, నిద్రవస్థలో విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అంటున్న గ్రామ ప్రజలు. అధికారులు పర్యవేక్షణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### రాణి నగర్– 4 లో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసిన అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీనరసమ్మ

**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 17:** నగరంలోని పాతూరు లో ఉన్న రాణి నగర్ 4 అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశాల మేరకు చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. నులిపురుగులు దరి చేరకుండా ఉండేందుకు చిన్నారులు విద్యార్థులు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రాలను వేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లిదండ్రులు స్థానికుల నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. రాణినగర్ 4 అంగన్వాడీ కేంద్ర ము లో ఆల్బెండజోల్ టాబ్లెట్ ఏఎన్ఎం లీలావతి అంగన్వాడి వర్కర్ లక్ష్మి నరసమ్మ ఆయా శ్రీలత గర్భవతులు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## జే ఈ ఈ లో ఎల్ఆర్జి అకాడమీ విద్యార్థులు ప్రభంజనం

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: ఎల్ఆర్జి నాయుడు జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలోని ఎల్ఆర్జి అకాడమీ విద్యార్థులు సోమవారం ప్రకటించిన జే ఈ ఈ ప్రధాన పరీక్ష మెయిన్ ఫలితాల్లో అద్భుత ఫలితాలతో రాణించారు. కళాశాల విద్యార్థి మనోజ్ 93 పర్సెంటైల్తో కాలేజీలో మొదటి స్థానాన్ని సాధించాడు. నిఖిల ప్రియ, కార్తీక్ కుమార్, సతీష్ భార్గవ్, సాయి సంపత్, రమ్యా బాయి, రాజేశ్వర్ నాయక్, అన్వికలా మరో ఏడుగురు జే ఈ ఈ లో క్వాలిఫై అయ్యారు. వీరిని వారి తల్లిదండ్రులతో పాటు ఎల్ఆర్జి విద్యాసంస్థల సెక్రటరీ బాలసుందరం, కాలేజీ ప్రిన్సిపల్ బ్రహ్మాచారి, అకడమిక్ డైరెక్టర్ ప్రసాద్ , లెక్చరర్లు అభినందించారు.సెక్రటరీ బాలసుందరం మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థి ఇంత అధిక పర్సెంటైల్ సాధించడం చాలా గొప్ప విషయం. మంచి కళాశాల్లో అడ్మిషన్ పొంది, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు. ఈ విజయానికి తోడ్పడిన లెక్చరర్లకు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.





## గొటుకూరులో భూములను కొలుస్తున్న
# రీ సర్వే అధికారులు

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని గొటుకూరులో భూముల రీ సర్వే కార్యక్రమం జోరుగా సాగుతోంది. మండల రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్... ఆదేశాలతో మంగళవారం రోజున గ్రామ సర్వేయర్లు వీఆర్వో, వీఆర్ఏ లు కలిసి గొటుకూరు సర్వే నంబర్ 120, 121 సర్వే నంబర్లు నందు భూములను రీ సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొటుకూరులో రీ సర్వే జరుగుతున్న ప్రాంతం వద్ద రీ సర్వే అధికారులకు రైతులు తమ భూమికి సంబంధించిన ఆధారాలును చూపించి భూములు కొలిపించుకోవాలని రీ సర్వే జరిగే సమయంలో రైతులు ప్రతి ఒక్కరు రీ సర్వే అధికారులు సహకరిస్తూ భూములను కొలపించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సర్వేయర్లు సుజాత, వీఆర్వో కుళాయి స్వామి, వి ఆర్ ఏ ఓబన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అద్దాల నారాయణస్వామికి జైలు శిక్ష...

**లేపాక్షి మేజర్ న్యూస్:** లేపాక్షి మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామానికి చెందిన అద్దాల నారాయణ స్వామి బైండ్ ఓవర్ కేసులను అతిక్రమించినందుకు జైలుకు పంపినట్టు డీఎస్పీ మహేష్ తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ కంచిసముద్రం గ్రామానికి చెందిన అద్దాల నారాయణస్వామి కి ఇప్పటికే పలుమార్లు బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. అయినా అతని పద్ధతులు మార్చుకోక పదేపదే నేరాలకు పాల్పడుతున్నారన్నారు. దీంతో లేపాక్షి ఎస్ఐ నరేంద్ర , అద్దాల నారాయణస్వామి అరెస్టు చేయడం జరిగిందన్నారు. తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ఉత్తరల మేరకు నిందితున్ని రిమాండ్ పంపేమన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తప్పవన్నారు . ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ జనార్ధన్, యుపిఎస్ సీఐ ఆంజనేయులు, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, ఎస్సై నరేంద్ర పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

### – ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపై బైఠాయింపు



**మడకశిర, రూరల్ న్యూస్ :** మండల పరిధిలోని చందకచర్ల పంచాయతీ దిగువ అచ్చంపల్లి గ్రామంలో మంగళవారం తాగునీటి సమస్యను పరిష్కరించండి అంటూ ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మహిళలు తెలిపిన వివరాల మేరకు, వేసవికాలం వచ్చిందంటే గ్రామంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. తాగునీటికై గతంలో రెండు బోరు బావులను ఏర్పాటు చేశారన్నారు., కానీ ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఒక బోరుబావి పూర్తిగా ఎండిపోయిందని అదేవిధంగా ఇంకొక బోరుబావిలో అరకొరగా నీరు వస్తున్నాయన్నారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన బోరుబావుని ఏర్పాటు చేసి, తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## సత్యాన్వేషణ వైపు
# పయనించండి

### – మాజీ ఎమ్మెల్సీ డా .గేయానంద్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ సత్యాన్వేషణ వైపు పయనించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం. గేయానంద్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం రూరల్ పరిధిలోని విద్యారణ్య నగర్ జోర్డాన్ పాఠశాలలో జేవీవీ ఆధ్వర్యంలో సత్యాన్వేషణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం షాహిన్ పర్వీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ గేయానంద్ మాట్లాడారు. సైన్సును నమ్మి ప్రచారం చేస్తూ సత్యం కోసం ప్రాణాలర్పించిన వైజ్ఞానికవేత్త బ్రూనో అని తెలిపారు. ఆయన మరణించిన రోజును ఏట సత్యాన్వేషణ దినోత్సవం గా జరుపుకుంటున్నారన్నారు. విద్యార్థులు సైన్సుపట్ల ఆసక్తి పెంపొందించుకోవాల్నరు. ఎందుకు, ఏమిటి, ఎలా అని ప్రశ్నించే తత్వం అలవరుచుకోవడం ద్వారా సత్యాలు తెలుస్తాయని, కొత్త ఆవిష్కరణలకు పునాది పడుతుందనన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. సైన్సు విస్తృత ప్రచారం కోసం, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా జేవీవి పని చేస్తోందన్నారు. జెవివి ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ ట్యలెంట్ టెస్టులో పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అంతకుముందు జేబీవీ నాయకులు తిరుపాలు, ప్రసాదరెడ్డి, ప్రసాద్, ముత్యాల రెడ్డి సైన్స్ విశేషాలను వివరించారు. పలు మ్యాజిక్ ప్రదర్శనలు చేసి చూపించారు. కార్యక్రమంతో జేవివి నాయకులు రామిరెడ్డి, ఉపాధ్యాయులు సైరా భాను, అనురాధ, యశోద్ కుమార్, ఇమ్రాన్ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూపురంలో ఛత్రపతి శివాజీ జయంతి
# వేడుకలకు తరలిరండి

### ఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్, వానర సేన ఆధ్వర్యంలో ర్యాలీ, విగ్రహ ఊరేగింపు




**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్, వానర సేన ఆధ్వర్యంలో 19వ తేదీన జరిగే చత్రపతి శివాజీ జయంతి ర్యాలీ, విగ్రహ ఊరేగింపు సందర్భంగా ఈరోజు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు చలపతి మాట్లాడుతూ, విగ్రహ ఊరేగింపు ర్యాలీలో ప్రతి ఒక్క హిందువు స్వచ్ఛందంగా పాల్గొనాలని మనవి చేశారు. "ఈరోజు దేశంలో ధర్మానికి ప్రతీక చత్రపతి శివాజీ. ఈ మహనీయుని జయంతి కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి. 19వ తేదీ ఉదయం 10 గంటలకు సుగురు ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి బైక్ ర్యాలీతో విగ్రహాన్ని ఊరేగించి చత్రపతి శివాజీ సర్కిల్, మేలాపురం క్రాస్ వరకు తీసుకువెళ్తాం. ప్రతి హిందువు పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కూటమి నాయకులను ఆహ్వానిస్తామని చెప్పారు. ముఖ్య అతిథులుగా నందమూరి బాలకృష్ణ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, లోకేష్, బీజేపీ మంత్రి సత్య కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎంపీలు అబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజును ఆహ్వానిస్తామని, వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని భారీగా నిర్వహిస్తామని చలపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ సభ్యులు, వానర సేన సేవా ట్రస్ట్ సభ్యులు, హ్యూమన్ రైట్స్ సభ్యులు, విశ్వ హిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యానవన రైతులకు అవగాహన సదస్సు

### ఏవో కృష్ణ తేజ

**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :-** కళ్యాణదుర్గం ఉధ్యాన అధికారి, కృష్ణ తేజ మాట్లాడుతూ, ప్రస్తుతం మామిడి పంటను రక్షించుకోవడానికి మామిడి ఫ్రూట్ కవర్స్ వలన లాభాలను కూడా వివరిస్తూ ఉద్యాన శాఖ 50% రాయితీ అందిస్తున్నదని రైతులకు తెలియజేశారు. మామిడి ఫ్రూట్ కవర్లు వాడడం వలన రైతుకు మామిడిపండ్ల ఉత్పత్తిలో నాణ్యమైన అధిక దిగుబడిన ఇచ్చే రక్షణ కవచమని ఇది వాడడం వలన మంగు మచ్చలు, తేనె మంచు పురుగు మొదలగు వాటిని నియంత్రించి నాణ్యమైన పండ్ల దిగుబడికి తోడ్పడుతుంది. పిందె దశలో అనగా నిమ్మకాయ నిమ్మకాయ/ కోడిగుడ్డు పరిమాణంలో ఉన్నపుడు మంచి పిందెలను సంచిలో పెట్టి మూడు సెంటీమీటర్ల పైన తొడిమకు సంచికి ఉండే తీగను గాలి చొరపడకుండా కట్టాలి. ఇలా వాడడం వలన అధిక సూర్యరశ్మి నుంచి కాపాడుకోవడమే కాకుండా వడగండ్ల వాన నుండి కాపాడుతుంది కాయ కుండే సహజ లక్షణాలను పెంచుతుంది తొడిమ దృఢన్గా తయారై కాయ పరిమాణాన్ని పెంచుతూ దాని యొక్క సహజరంగును కూడా పెంచుతుంది తక్కువ కాలంలోనే పెరుగుదల సామర్థ్యాన్ని పెంచి అధిక దిగుబడి ఇస్తుంది. ఎక్కువ రోజులు పండు పాడవకుండా నిల్వ ఉంటుంది అని తెలియజేశారు. కనుక మామిడి రైతులు 50% రాయితీని ( 1 హెక్టారుకి, 15000/-) సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ వారికి ఆర్కే వి వై క్రింద రోటవేటర్స్, తైవాన్ స్ప్రేయర్స్, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ వీడర్లు, బ్రష్ కటర్స్ కూడా 40–50% రాయితీ కల్పిస్తున్నట్లు మరియు ఇతర రైతులు కొత్త తోటలు తదితర ఉధ్యాన పథకాల సమ్మదించి రాయితీ లను పొందాలంటే ఈ -పంట నమోదు తప్పని సారి తెలియజేసారు.



## కూడేరు మండల వ్యాప్తంగా ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు విద్యార్థులకు పంపిణీ



**కూడేరు మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా కూడేరు మండలం వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ ఉషారాణి మంగళవారం ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు పాఠశాలల్లో విద్యార్థులు కు పంపిణి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ... వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ముఖ్యంగా చేతులు శుభ్రత పాటించాలని తెలియజేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఆల్బెండజోల్ 400 ఎంజి టాబ్లెట్లను నమిలి మింగాలని, విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిప్సం వాడకంతో వేరుశనగలో అధిక దిగుబడులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రబీ సీజన్ లో వేరుశనగ పంట సాగు చేసిన రైతులు... పంట ఊడలు దిగే దశలో.. ఎకరాకు 200 కేజీల జిప్సం వేసుకున్నట్లయితే .. పొలం బాగా గుల్ల పారి ఊడలు దిగి.. అధిక దిగుబడి, నూనె శాతం అధికంగా వస్తాయని అనంతపురం రూరల్ ఏవో వెంకట కుమార్ తెలిపారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి, గొల్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలలో ఏవో వెంకట్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఏవో మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ యాప్ ను లింకు ద్వారా ప్రతి రైతు ఇన్స్టాల్ చేసుకోవాలని, యూబారైజెషన్ కిసాన్ డ్రోన్ యాప్ కూడా ప్రతి రైతు మీ ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు రబీ సీజన్ లో సాగుచేసిన పంటను క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ కింద అలాట్మెంట్ చేసిన ప్రతి రైతు సేవా కేంద్రం నుంచి మట్టి నమూనాలు సేకరించి తొందరగా పంపవలసిందిగా ఆ గ్రామ ఎంపీఈ ఓ, జడ్.బి.యన్ ఫ సిబ్బందిని ఏవో ఆదేశించారు. తెలియజేశారు. ఇకపై ప్రతి రైతు కూడా .. సాగు చేసిన పంటను... ఆర్ అయితే నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి యు.భాగ్యశ్రీ , యం.పి.ఈ.ఓ రేష్మ , గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పుట్టపర్తిలో మేకల బిక్షంకు అపూర్వ స్వాగతం పలికిన దళిత సంఘాల నాయకులు

**బుక్కపట్నం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ గా ఎన్నికైన మేకల భిక్షం (దాసు) తొలిసారిగా శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా పుట్టపర్తికి విచ్చేశారు.ఈ మేరకు మంగళవారం పుట్టపర్తికి విచ్చేసిన ఆయనకు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ప్రశాంతి నిలయంలోని శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శించుకున్నారు. ప్రశాంతి నిలయంలోని శాంతి భవనంలో ఉన్న మేకల భిక్షంను సత్యసాయి జిల్లా దండోరా,ఎంఆర్పిఎస్ అధ్యక్షులు గంగాద్రి ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.సత్యసాయి బాబా చిత్రపటాలను బహూకరించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు కరెంట్ వెంకటేష్, పెద్దన్న,నాగన్న, రంగప్ప, సాయి ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్, ఈవోను సన్మానించిన లేపాక్షి బ్రాహ్మణులు



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి లోని రాముని గుడిలో ఆలయ చైర్మన్ రమానందన్, ఈవో నరసింహమూర్తి, ఆగమీకులు సునీల్ శర్మ, లేపాక్షి రాంప్రసాద్ కు లేపాక్షి గ్రామానికి చెందిన బ్రాహ్మణ సంగం ప్రతినిదులు , కీర్తి శేషులు ముత్తూరు వెంకటరాయప్ప వారి కుటుంబ సబ్యులు సన్మానించడం జరిగింది , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసినందుకు సంగం ప్రతినిదులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్ణ వార్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో విధులను నిర్వహిస్తున్న స్వర్ణ వార్డు ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపినాథ్, రాము నాయక్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావును మంగళవారం కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ స్వర్ణ వార్డ్ ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ మంజూరు మరియు ట్యూషన్ ఫీజులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను వెంటనే విడుదల చేయాలనీ కోరారు. ఉద్యోగుల సీనియారిటీ జాబితాను త్వరితగతిన ఖరారు చేయడంతో పాటు, ఏపీ జి ఎల్ ఐ నామినీ ఆమోద ప్రక్రియను పూర్తి చేయాలనీ కోరారు. కార్యాలయాల్లో ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమంతు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేసీ నాగరాజు, నాయకులు వరప్రసాద్, తిమ్మరాజు, భగీరథ రెడ్డి, శివశంకర్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మండల నాగరాజుకు ప్రతిష్టాత్మక గవర్నర్ సుప్రీం లెగసీ ఆనర్ - 2026 పురస్కారం




**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురానికి చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్ మండల నాగరాజు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. సామాజిక సేవా రంగంలో ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తిస్తూ.. వర్తీ వెల్‌నెస్ ఫౌండేషన్ ట్రస్ట్ వారు సోమవారం గవర్నర్ సుప్రీం లెగసీ ఆనర్ – 2026 ప్రశంసా పత్రాన్ని అందజేశారు. డాక్టర్ నాగరాజు సమాజ అభివృద్ధి కోసం, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి, మానవతా విలువలతో కూడిన సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయన నిరంతర సేవలను కొనియాడుతూ.. ఫౌండేషన్ డైరెక్టర్ సౌమ్య బాజ్‌పాయ్ ఈ పురస్కారాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా డాక్టర్ మండల నాగరాజు మాట్లాడుతూ.. ఈ గుర్తింపు తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేస్తానని పేర్కొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల పలువురు ప్రముఖులు, ఆయనకు అభినందనలు తెలిపారు.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలని చండీయాగం

**లేపాక్షి మేజర్ న్యూస్:** శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు న ఉదయం అభిషేక అర్చనలు ,10 గంటలకు సింహవాహనోత్సవము, 11 గంటలకు చండీ హోమము, ఒకటిన్నరకు మహా పూర్ణాహుతి కార్యక్రమం, ఐదు గంటలకు పార్వటోత్సవము, రాత్రి 10 గంటలకు ముత్యాల పల్లకి సేవ, కీలుగుర్రాలు ప్రదర్శన కార్యక్రమాలు జరిగాయి, ముఖ్యంగా లేపాక్షి ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులకు పంటలు బాగా పండాలని చండీ హోమ కార్యక్రమం నిర్వహించినట్లు చైర్మన్ రమానందన్,ఈ వో నరసింహ మూర్తిలు పేర్కొన్నారు, చండీ హోమం అంటే చండీ అంటే పరాశక్తి రూపమైన దుర్గాదేవి, ఈ హోమం ద్వారా దుర్గాదేవి మహత్యంలోని 13 అధ్యాయాలను మంత్రాచారణతో చదివి భక్తాదులకు విరివిస్తారు, నవరాత్రి సమయాల్లో, కుటుంబ శాంతి, శుభ ముహూర్తాల్లో, వ్యాధి నివారణ తదితర సమయాల్లో చండీయాగం నిర్వహిస్తారని ఆగామికులు సునీల్ శర్మ వివరించారు, మొదట గణపతి పూజ, కలశ స్థాపన, దేవి అవహన తదితర కార్యక్రమాలు నిర్వహించారు, చండీ హోమం వల్ల శత్రు బాధలు, దుష్ట దృష్టి నివారణ, కుటుంబ శాంతి, ధైర్యం, ఆత్మవిశ్వాసం , ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుందని తెలియజేశారు, చండీ హోమం మనలోని భయం, అలసత్వం , నెగిటివ్ శక్తులను దహనం చేసి సానుకూల శక్తిని కలిగిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తాదులు పెద్ద సంఖ్యలో హాజరవ్వడం జరిగింది. చండీ హోమంలో పాల్గొన్న భక్తాదులకు చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందించారు.



కన్నుల పండువగా సాగిన పూలపల్లకీ ..





## విజయవాడలో ఘనంగా
# వెటరన్స్ డే వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన హోం మంత్రి అనిత**




**ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, ఫిబ్రవరి 17:-** విజయవాడలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'వెటరన్స్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై సైనిక వీరులకు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, సైనిక వీరులకు గౌరవ వందనం స్వీకరించడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. యూనిఫామ్‌లో ఉన్నా లేకపోయినా మాజీ సైనికులు సరిహద్దుల్లోనే కాకుండా సమాజంలోనూ, విపత్తుల సమయంలో అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. దేశ నిర్మాణంలో వారి సహకారం అమూల్యమని పేర్కొన్నారు. దేశాన్ని కుటుంబం, కులం, మతం కంటే ఎక్కువగా ప్రేమించడం అంటే ఏమిటో మాజీ సైనికులు తమ సేవల ద్వారా దేశానికి చూపించారని అన్నారు. సైనికులతో సమానంగా త్యాగం చేస్తున్న వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాజీ సైనికుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు. ప్రత్యేకంగా సైనిక్ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మాజీ సైనికుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. యువత కూడా మాజీ సైనికుల సేవలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, దేశభక్తి లక్షణాలను పెంపొందించుకోవాలని హోం మంత్రి పిలుపునిచ్చారు.









## కన్నుల పండుగగా గురవయులకు పాలు పోసే కార్యక్రమం

**కుందుర్పి మేజర్ న్యూస్** మండల పరిధిలోని రుద్రంపల్లి గ్రామంలో గోరవయులకు పాలు పోసే కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.రుద్రంపల్లిలో గతమూడు రోజులుగా ఈశ్వరస్వామి రథోత్సవ కార్యక్రమం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం సాయంత్రం గోరవయులకు పాలుపోసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అనేకమంది గ్రామప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# విజ్ఞాన కేంద్రాలుగా గ్రంథాలయాలు

**– చైర్మన్ వడ్డే వెంకట్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** వినోదం, విజ్ఞానం, కాలక్షేపం ఆశించే వారికి, ఉద్యోగాస్తులకు అవసరమైన మెటీరియల్ సమాచారం అందించే విజ్ఞాన కేంద్రాలుగా గ్రంథాలయాలను రూపొందించడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ వడ్డే వెంకట్ తెలిపారు. మంగళవారం స్థానిక గ్రంథాలయాన్ని వడ్డే వెంకట్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయంలోని రికార్డులు, వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. పాఠకులకు అందుతున్న సేవలు, వసతులను పాఠకుల నుండి ఆరా తీశారు. స్థానిక గ్రంథాలయానికి ప్రహరీ గోడ లేకపోవడంతో పరిసర ప్రాంతాలు చెత్త చెదారాలతో మూత్ర విసర్జనతో దుర్గంధంగా మారిందని పలువురు పాఠకులు ఆయన దృష్టికి తెచ్చారు. గ్రంథాలయ రక్షణ నిమిత్తం ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు అనుమతులు మంజూరు చేసిందని, ప్రహరీ గోడ నిర్మాణం సత్వరమే చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు, గ్రంథాలయాల పాఠకుల అవసరాల నిమిత్తం తాగునీటి వంటి వసతులు, వారికి అవసరమైన విద్యా విజ్ఞాన వినోద లకు అవసరమైన దిన, వార, మాస, పత్రికలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ ను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బుజ్జి నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిటీహాల్‌కు స్థలానికి కేటాయించండి

**– నకిలీ వికలాంగులపై చర్యలు తీసుకోండి**



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగ కమిటీ హాల్ కి 5 సెంట్లు స్థలం కేటాయించాలని తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. అలాగే తలుపుల ఒక దళారి 50 వేలు తీసుకుంటూ దొంగ దివ్యాంగుల సర్టిఫికెట్లు మంజూరు చేయిస్తు న్నారని, దొంగ వికలాంగులు సర్టిఫికెట్లు మంజూరు చేసిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగ వికలాంగుల వల్ల నిజమైన దివ్యాంగులకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జగిలి.ఈశ్వరయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య ఏఐవైఎఫ్ నాయకులు అశోక్ వికలాంగులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణుల సీఎం చంద్రబాబుని కలిసిన రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ



**శింగనమల,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ కలిశారు.నాయి బ్రాహ్మణ కులస్థులు పడుతున్న ఇబ్బందులను సీఎంకు క్లుప్తంగా వివరించారు.బీసీ కులాల్లో బీసీ "ఏ" లో చాలా వెనుకబడిన కులంగా నాయి బ్రాహ్మణులు ఉంటారని వారికి ఆర్థికంగా,విద్యా పరంగా ఉద్యోగ పరంగా ప్రభుత్వం నుంచి సరైన అవకాశాలు లేక సాంప్రదాయమైన షేవింగ్ సెలూన్ వృత్తి మరియు వాయిద్య వృత్తిని క్రమేణ వదిలిపెట్టి రోజువారి కూలీలుగా,అపార్ట్ మెంట్ల వద్ద వాచ్ మెన్ లుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 ద్వారా నాయి బ్రాహ్మణ కమ్యూనిటీని కూడా ఆర్థికంగా, పైకి తీసుకొని రావాలని సీఎంకు వినతి పత్రం అందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కమ్యూనిటీ పరంగా మీరు కూడా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి పట్టణ ప్రాంతాల వరకు ఏ విధంగా సహాయ సహకార అందించాలనే ప్రణాళికలు సిద్ధం చేసుకుని మరలా కలవాలని వాటిని కచ్చితంగా కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కమ్యూనిటీకి అండగా ఉంటుందని తెలియజేశారు.

## గడ్డివామి దగ్ధం

**- లక్ష రూపాయలు నష్టం**



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెవిటివారిపల్లి దళితవాడకు చెందిన సూరి పశువులను మేపుకుంటూ జీవనం కొనసాగించేవారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సూరికి చెందిన గడ్డివాముకు నిప్పు పెట్టారని,దీనితో లక్ష రూపాయలు వరకు నష్టంవాటిలిందని బాధితుడు సూరి కన్నీరుమున్నీరయ్యారు. పశువులను మేపుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకునే వానిని అకాలంగా జరిగిన నష్టం వలన తమ కుటుంబ పోషణతో పాటు పశువుల పోషన సైతం కష్టత రంగా మారిందని, ప్రభుత్వం తమను ఆదుకొని తగు న్యాయం చేయాలని బాధితులు సూరి కన్నీరుమున్నీరు.

## నులిపురుగుల నివారణకై చిన్నారులకు

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ




**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** నులిపురుగుల నివారణకై చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. గుంతకల్ పట్టణంలోనే అన్ని వార్డులలో గుంతకల్ పిపీ యూనిట్ హాస్పిటల్, అర్బన్ హాస్పిటల్స్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమాన్ని పట్టణంలోనే రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్లో అడిషనల్ జిల్లా వైద్య అధికారిని డాక్టర్ జయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందని, దీనివల్ల చిన్నారులకు అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు తీసుకోవాలని చిన్నారులకు సూచించారు. ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఈ నెల 24వ తేదీన మరల ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క చిన్నారి ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ రఘునందన్, సూపర్వైజర్ పద్మలత, ఎంపి హెచ్ ఏ లు మేరీ సుజాత, సావిత్రి, ఆర్. పద్మావతి, సలోమి, జ్యోతి, వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం

**-రూ.40 వేల నష్టం**



**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని మొరంపల్లి గ్రామంలో గడ్డి వాము అగ్నికి ఆహుతైన ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులుకు చెందిన గడ్డి వాము అకస్మాత్తుగా మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారం ప్రకారం, పొలంలో నిల్వ ఉంచిన గడ్డి కుప్పకు అనూహ్యంగా మంటలు చెలరేగి క్షణాల్లోనే వ్యాపించాయి. మంటలను గమనించిన గ్రామస్తులు వెంటనే నీటి సహాయంతో ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే గడ్డి మొత్తం కాలిపోయినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు రూ.40 వేల వరకు నష్టం వాటిల్లినట్టు రైతు శ్రీనివాసులు వాపోయాడు. పశువుల పోషణ కోసం నిల్వ చేసిన గడ్డి కాలిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. ఇటీవల వర్షాభావ పరిస్థితుల్లోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, ఇప్పుడు ఈ అగ్ని ప్రమాదం మరింత భారంగా మారిందని ఆయన తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. అనంతరం అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపులోకి తెచ్చింది

## రైతులకు కావాల్సిన యంత్ర పరికరాలు త్వరలో అందిస్తాం




**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** రైతులకు కావాల్సిన యంత్ర పరికరాలు త్వరలో వస్తాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. దోనిముక్కల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి లీనా వసుంధర అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి రవి కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ప్రతి రైతు ఏపీఎఫ్ఆర్ నందు రిజిస్టార్ చేసుకోవాలని, రైతు ఐడి పొందాలని తెలియచేశారు. అలాగే ప్రతి రైతు ఏపీ ఎయిమ్స్ యాప్ ను రైతులు తమ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, దిని వలన చాలా ఉపయోగం అని తెలిపారు. అలాగే డ్రోన్ యాప్ ద్వారా కూడా పురుగు మందులు పిచికారీ చేసుకొనుటకు యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే రబి నందు ఈ పంట ద్వారా క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులు ఈ కేవైసీ చేసుకోవలెననీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆఫీస్ టెక్నికల్ ఏవో బాలునాయక్, ఏఈఓ శ్రీనివాసరావు, ఎంపీఈవోలు అనిత, నాగరాజు, దోనిముక్కల గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం దగ్గర ఉండే కంపోస్ట్ యాడ్ లో చెత్తను వేయాలి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జి.కొట్టాల రోడ్డు నందు ఉన్నటువంటి మున్సిపాలిటీ వ్యర్థ పదార్థాలు వేస్తున్న స్థలాన్ని సిపిఐ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ ఆధ్వర్యంలో జరగగా దీనికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, రాష్ట్ర హమాలి యూనియన్ సహాయ కార్యదర్శి మహేష్ హాజరై వారు మాట్లాడుతూ.. 2008, 10 లో మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త పట్టణంలో కొన్ని ప్రాంతాలలో వేస్తుండేవారని, కాలక్రమేణా పట్టణం విస్తరింపడం వల్ల ఒకే చోట వేయాలని కౌన్సిల్ నిర్ణయించడంతో 2012లో తిమ్మాపురంలో ఉండు 27 ఎకరాల భూమిని ఎంపిక చేసుకుని 12వ ఆర్థిక సంఘం ద్వారా రూ.95 లక్షలతో ఆనాటి మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు అప్పటి ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో కాంపౌండ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. సేకరించిన చెత్తను ఈ 27 ఎకరాలలో వెయ్యకుండా, కొంతమంది మున్సిపల్ అధికారులు పట్టణం దగ్గరలో ఉందని పారిశుద్ధ చెత్తనంతా జి కొట్టాల రోడ్డు ప్రక్కన వెయ్యడం జరుగుతుందని అల వెయ్యకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హమాలి యూనియన్ సహాయ కార్యదర్శి మహేష్, రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని పి.కొత్తపల్లి సమీపంలోని మలకవారిపల్లి – సామ చేనుబైలు మధ్యలో బైక్ అదుపు తప్పి మహిళ తీవ్రంగా గాయపడింది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు గాండ్లపెంట మండలం నల్లసాని వారిపల్లి చెందిన రామలక్ష్మమ్మ, చెన్నయ్య దంపతులు. ముదిగుబ్బ మండలం సంకేపల్లిలోని వీర నారాయణస్వామి ఆలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా .. మలకవారిపల్లి సమీపంలో రాగా వారు ప్రయాణి స్తున్న బైక్ ఒక్కసారిగా అదుపు తప్పడంతో బైక్ లో వెనుక కూర్చున్న రామ లక్ష్మమ్మ ఒక్కసారిగా రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు గమనించి 108వాహనం ద్వారా బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రామ లక్ష్మమ్మ మంగళవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

# ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ధర్నా



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కోట గోడ ఆనుకుని చుట్టూ 411 సర్వే నెంబర్ 8 ఎకరాల 16 సెంట్లు ప్రభుత్వ భూములను కబ్జా (ఆక్రమణ) కాకుండా కాపాడండి మంగళవారం తలుపుల తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేసి ఆపై అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయం కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ భూములు లేట్ ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ భూములు కబ్జా చేసి మూడు పోషన్లో పునాదులు కూడా నిర్మించారు. అక్కడే అనుకుని దాదాపు 30 సెంట్లు ప్రభుత్వ భూమిని కొంతమంది జెసిబి లతో క్లీన్ చేసి కబ్జాకు సిద్ధంగా ఉన్నారని ఈ స్థలాలను దివ్యాంగుల భవనానికి ఉపయోగించాలని కోరారు మండలంలో దాదాపు 500 మంది దాకా దివ్యాంగులు పలు పనులు మీద తలుపులకు వచ్చి నప్పుడు కాలకృత్యములు తీర్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. బయట ఎండ, వానలకు ఉండలేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్ని అర్జీలు ఇచ్చిన దివ్యాంగుల భవనం ఇంతవరకు నిర్మించలేదు. ఈ స్థలాన్ని దివ్యాంగుల భవనానికి, భారత కమ్యూ నిస్టు పార్టీ ఆఫీసుకు ఇవ్వాలని కోరారు. తలుపుల పేరు రావ డానికి తలుపుల కోట ముందు ఉన్న తలుపులే కారణమని పెద్దలు చెబుతుంటారు.. కోట గోడ లోపల ఆనుకొని ఉన్న భూమిని కబ్జా చేసి కంచి కూడా వేశారు. ఈ భూముల విలువ సెంటు లక్షలలో పలుకుతోంది అధికారులు మౌనంగా ఉంటే తలుపులు మూసేసి కోట అంతా మాదే అని చెప్పే వాళ్ళు చాలా మంది ఉన్నారన్నారు. అధికారులు మేల్కొని తలుపులలో ప్రభుత్వ భూములను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, రాబోవు రోజుల్లో ప్రభుత్వ అవసరాలకు వాటిని ఉపయోగించుకోవాలి అధికారులు చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ కి ఫిర్యాదు చేయడంతో పాటు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జగిల ఈశ్వరయ్య, డిహెచ్పిఎస్ సమితి జిల్లా కార్యదర్శి అంజన్న బాబు, సిద్దయ్య, ఎల్ వి రమణ, మండల వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



## పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కదిరి,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఇఖ్రా స్కూల్, నిజాంవలి కాలనీ(అల్ ఖైర్ నగర్) లో పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు సిఎస్ ఇస్మాయిల్ ఆజాద్, మదన్ కుమార్ మాట్లా డుతూ పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో పేదల నివసించే ప్రాంతంలో ప్రత్యేకించి బీడీ కార్మి కుల నివాస ప్రాంతంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయ మన్నారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు, బీడీ కార్మికులు శిబిరానికి వచ్చి వైద్య సేవలు పొందారు. పీపుల్స్ హెల్త్ సొసైటీ వారు వీరికి ఉచితంగా మందులు అందిం చారు. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్లు సిఎస్ ఇస్మాయిల్ ఆజాద్, సివి, మదన్ కుమార్, తన్విర్ అలీ ఖాన్, ఎం.నిశ్చల, బి. నారాయణస్వామి నాయక్ వైద్య సేవలు అందించారు. పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లకు నిర్వాహకులు రామక్రిష్ణ, జి.ఎల్. నర సింహులు, జగన్మో హన్, సాంబశివ, ముస్తాక్, బాబ్ జాన్, ఉదయ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మామిడి యాజమాన్య పద్ధతులపై అవగాహన



**ఎన్ పికుంట, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండలంలోని వెలి చెలమల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రైతు వై. ప్రతాప్ రెడ్డి పొలం లో మామిడి తోట యాజమాన్యం పద్ధ తులపై ఉద్యాన అధికారి ఎస్ ప్రతాప్ రెడ్డి గ్రామంలోని మామిడి సాగు చేస్తు న్న రైతులకు మామిడి యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి పూత, పిందె దశలో ఉండడం వలన రసాయనిక మందులు ఏవి పిచికారి చేయకూడదని తెలిపారు. పిందెలు బఠానీ, గోలి సైజు వచ్చిన తర్వాత పిచికారి చేసుకోవాలి. అదేవిధంగా మామిడి చెట్లకు యూరియా, సింగిల్ సూపర్ ఫాస్పేట్, పొటాష్, జింక్ సల్ఫేట్, బోరాన్ వంటి ఎరువులను తగు మోతాదులో చెట్లపాదులలో వేసి నీటి తడులు ఇవ్వడం వలన మామిడిలో కాయ సైజు పరిమాణం, నాణ్యత పెరుగుతుంది. అలాగే మామిడికాయ బత్తాయి సైజు అంత పరిమాణం ఉన్న ప్పుడు ఫ్రూట్ కవర్స్ ని కట్టిన యెడల చీడపీడలు, ఊజీ వం టి సమస్యల నుంచి కాపాడుకొని మార్కెట్ నాణ్యత ప్రమాణా ను పెంచుకొని దిగుబడి సాధిస్తూ అధిక ఆదాయం పొందవచ్చని వారు తెలి పారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతు విశిష్ట సంఖ్య ఆయా గ్రామాల్లో ఇంకా నమోదు చేయించుకోని రైతులు ఈ నెల 25వ తేదీ లోపు చేయించుకోని ఎడల వారికి పీఎం కిసాన్ మొదలగు ప్రభుత్వ పథకాలు భవిష్య త్తులో అందవని తెలియజేశారు. అలాగే ఈ పంట నమోదు ఈనెల 20వ తేదీలోపు పూర్తి చేసి 25వ తేదీలోపు ఈ కేవైసీ పూర్తి చేయాలని రైతులకు, రైతు సేవా కేంద్ర సిబ్బందికి సూచించారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీ నాయకుడు రామచంద్ర మృతి

### - మంచి కార్యకర్తను కోల్పోయాం రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఆకుతోట రామచంద్ర (60) చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. గత నెలలో మండలంలోని డబురువారిపల్లి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకుతోట రామచంద్ర గాయపడ్డారు. కుటుంబ సభ్యులు చికిత్సల కోసం తిరుపతి రొయ్య ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. విషయం తెలుసుకున్న రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి మండల కేంద్రంలోని మృతి స్వగృహానికి చేరుకొని భౌతిక ఖాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పార్టీ ఓ మంచి నాయకుడిని కోల్పోయిందని వాపోయారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో రామచంద్ర చూపిన చొరవ ఎనలేని దంటు కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నివాళు లర్పించిన వారిలో సత్య సాయి జిల్లా కార్యదర్శి గంగాధర్, మున్నా, రాయలసీమ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి సిద్ధరామయ్య, జిల్లా కమిటీ సభ్యులు చంద్ర, శీనా, వెంకటేష్, మునెప్ప, రవి నాగరాజు ,రాజమ్మ, తులసమ్మ, గంగులమ్మ, శివమ్మ, నాగరత్నమ్మ, ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ భాష, నాయకులు ఇర్ఫాన్, వైద్య సంఘం నాయకులు మునిరెడ్డి, తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు ఆల్బెం డజోల్ మాత్రల పంపిణీ

### - ఆరోగ్యంపై అవగాహన

**తనకల్లు, మేజర్ న్యూస్:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో మంగళవారం ఎంపీ డీవో రామ్‌కుమార్, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మట్టి మార్గంగా వ్యాపించే నులి పురుగులు పిల్లల్లో రక్తహీనత, బలహీనత, కడుపునొప్పి వంటి సమస్యలకు కారణమవుతాయని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు వాడడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సూర్య నారాయణ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది ధనలక్ష్మి, హసీనా, దేశే నాయక్, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రాజ్, శ్రీనివాసులు నాయక్, ఆశా కార్యకర్త మంజుల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల యందు మండల వైద్యాధికారి ని అలేఖ్య ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అలెబ్జెండల్ జోల్ గుళికలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్ విచ్చేసి ఆయన చేతులు మీదుగా విద్యార్థినీలకు మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పలువురు మాట్లాడుతూ రెండు సంవత్సరాల లోపు పిల్లలకు 200 ఎంఎల్ 19 సంవత్సరాల లోపు పిల్లలకు 400 ఎం.ఎల్ డోస్ గల మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని, మండల వ్యాప్తంగా 5512 మందికి మాత్రలు వేసామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. కేజీబీవీ ఎస్ ఓ శిరీష, సూపర్వైజర్ సుధా కర్,రెడ్డమ్మ, మహబూబ్ బాషా, పీహెచ్ ఎం భారతి, ఏఎన్ఎంలు, ఎమ్మెపి చ్వోలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తవ్వేస్తారు..ఆపై వదిలేస్తారు

◆ పగిలిన పైప్‌లైన్.. డ్రైనేజీ నీరంతా పైపులైన్లలోకి

◆ పట్టించుకొనే వారు లేరంటూ ప్రజలు ఆవేదన





**కదిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎక్స్‌లేటర్ వాహనంతో వైర్లను భూమిలోపల వేయడం జరుగుతోంది. ఈ కారణంగానే ఎక్స్‌లేటర్ వాహనంతో వైర్లను లోపలికి పంపే క్రమంలో రోడ్డులో గుంతను తవ్వయడం జరుగుతోంది. దీంతో భూమిలోపల భాగాన ఉన్న తాగునీటి పైపులైన్‌కు దెబ్బతినడం జరుగుతోంది. ఈ కారణంగా కాలువల్లోని నీరంతా పైపుల్లోకి చేరి నీరంతా కలుషితమవుతోందని పట్టణంలోని మదనపల్లి రోడ్డు డాక్టర్ సులేమాన్ వీధి వాసులు వాపోతున్నారు. గత కొన్ని రోజులుగా కాలనీలో ఎక్స్‌లేటర్ వాహనం ద్వారా వైర్లను రోడ్డును తొలచి భూమిలోకి పంపడం జరుగుతోంది. వీధికి డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయని కారణంగానే అక్కడి వాసులు వారి ఇళ్ల వద్దనే డ్రైనేజీ గుంతలు తవ్వకోవడం జరిగింది. గుంతలు తవ్వడంతో పాటు పైప్‌లైన్లు దెబ్బతినడంతో మురుగునీరంతా పైపుల్లోకి చేరుతోందన్నారు. ప్రస్తుతం నీరంతా కలుషితమవుతోందని, ఆ నీటినే తాము ఇంటి అవసరాలకు వాడుకోవాల్సివస్తోందన్నారు. పలిగిన పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయని కారణంగానే తాము కలుషిత వాడుకోవాల్సివస్తోందన్నారు. తాము పడుతున్న ఇబ్బందులను మున్సిపల్ అధికార యంత్రాంగం పట్టించుకోవాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా పాలనాయిక జాతర



**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండల పరిధిలోని శ్రీమజ్జనపల్లి గ్రామంలో పాలనాయక జాతర కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు కొంగుబంగారం గా కొలిచే పాలనాయకస్వామి సన్నిధిలో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జల్దీ కార్యక్రమాన్ని నిర్వహించి,ప్రధానవీధుల గుండా స్వామి వారిని ఊరేగించారు. ఈసందర్భంగా ఉచిత అన్నదాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. అనేకమంది భక్తులు స్వామి వారికి పండ్లు,పలహారాలు కొబ్బరికాయలు రంగురంగు పూలను సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరింపజేశారు.

### మండలంలో యథేచ్ఛగా

# మట్టి తవ్వకాలు

- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి ముడుపులతో చూసి చూడనట్టు
- వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అధికారులు రాత్రి వేళల్లో మట్టి తవ్వకాలు జరుపుతున్న
- మట్టి వ్యాపారస్తులు



**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** మండలంలో యదేచ్ఛగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొంతమంది వ్యాపారస్తులు భారీ స్థాయిలో మట్టిని తవ్వి తరలిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పరిసరాల్లో, వ్యవసాయ భూముల వద్ద మరియు చెరువుల సమీపంలో రాత్రివేళల్లో జేసీబీలు, ట్రాక్టర్లతో మట్టి తవ్వకాలు జరుపుతూ డబ్బులు దండుకుంటున్నారని సమాచారం. ముఖ్యంగా అర్ధరాత్రి తర్వాత వాహనాల రాకపోకలు ఎక్కువగా కనిపిస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి భారీ గండి పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాయల్టీ, అనుమతి రుసుములు చెల్లించకుండా మట్టి తరలింపులు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, సంబంధిత శాఖ అధికారులు ముడుపుల కారణంగా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని స్థానికులు అంటున్నారు. అక్రమ మట్టి తవ్వకాల వల్ల భూగర్భ జలాల స్థాయి తగ్గిపోవడంతో పాటు, భూమి గర్భం దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువుల గట్టు బలహీనపడటం, వ్యవసాయ భూములు పాడైపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కేసులు నమోదు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోతే

# చర్యలు తప్పవు

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరిక
ఐవీఆర్ఎస్ లో ఫిర్యాదులపై స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
ఎంఈఓలు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్న ఎమ్మెల్యే
ప్రధానోపాధ్యాయుల ప్రతి రోజు భోజనం పరిశీలించాలని సూచన



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత లేదంటూ వచ్చిన ఫిర్యాదులపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. అయితే ఈ పథకం నిర్వహణపై ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహిస్తూ లోపాలను గుర్తిస్తోంది. ఈ క్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ఓ పాఠశాలలో భోజనం నాణ్యత బాగాలేదని తల్లిదండ్రులు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంఈఓలతో పాటు ఇతర అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. భోజనం అధ్వాన్నంగా ఉందని తల్లిదండ్రులు చెబుతున్నారంటే అధికారుల పర్యవేక్షణ ఏమైందని ప్రశ్నించారు. ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వారికి తోచింది పెడుతామంటే కుదరదని.. ప్రభుత్వం నిర్దేశించినా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రతి రోజు ఏదో ఒక పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. లోపాలు గుర్తిస్తే.. వెంటనే ఏజెన్సీపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పిల్లలు తినే ఆహారాన్ని పరిశీలించాలని.. అవసరమైతే రుచి చూసి మార్పులు చేయాలన్నారు. ఏజెన్సీ వారు వినకపోతే.. డీఈఓకి తెలియజేయాలన్నారు. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో తీసుకొచ్చిన ఈ పథకంలో లోపాలను సహించేది లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం తాను కూడా నేరుగా పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్నభోజన నాణ్యతను పరిశీలిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.